**పత్రికా రచనలో ఆసక్తిగలగలవారికి ఆహ్వానం**

పత్రికా రచనపట్ల ఆసక్తిగల డాక్టర్లు, ఇంజనీర్లు,
విశ్రాంత పత్రికారచయితలకు , యువతకు, విద్యార్థులకు
అవకాశం. మరిన్నివివరాల కోసం సంప్రదించండి
సెల్ :9440662699
rv@rajadhanivartalu.com

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు

**యాడ్ రిప్రజెంటివ్స్ కావలెను**

కృష్ణా, గుంటూరు జిల్లాలో యాడ్స్ సేకరించుటకు
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను
ఆకర్షణీయమైన వేతనము, ప్రోత్సాహకాలు ఇవ్వబడును
మరిన్నివివరాల కోసం సంప్రదించండి
సెల్ :9440662699
rv@rajadhanivartalu.com

ఆదివారం 29 నవంబరు, 2015 అమరావతి. సంపుటి : 1 సంచిక : 9 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | www.rajadhanivartalu.com, facebook.com/rajadhaniv | పేజీలు 8 | వెల : రూ. 5.00

వివరాలు 2లో
సాక్ష్యాలుగా మారుతున్న సెల్ఫీలు!

వివరాలు 3లో
ఆంధ్రాకు వ్యవసాయ పరిశోధనా సంస్థలు



వివరాలు 3 లో
నాడు ఉప్పు సత్యాగ్రహం
నేడు మట్టి సత్యాగ్రహం



వివరాలు 4 లో



వివరాలు 7లో
త్రివిష్టక దేశంతో భారత్ చర్చలు
భవిష్యత్‌కు నాంది...



వివరాలు 8లో
అంతర్జాతీయ క్రికెట్‌కు జాన్సన్ గుడ్‌బై



వివరాలు 5లో



వివరాలు 4 లో
రుమటాయిడ్ ఆర్థ్రైటిస్
ఆరోగ్యం

# రాజధాని రైతుల గుండె చప్పుడు

## మాటలేనా ....? : రాజధాని రైతులు

**రావా[ప్రతినిధి, రాజధాని :** ఎన్నోఏళ్లుగా వ్యవసాయాన్నే ప్రధాన ఆర్థికవనరుగా చేసుకున్న రైతులను రాజధాని భూములకోసం మంత్రులంతా మాటలతో కోటలు దాటించి ఇప్పుడు మాత్రం మొహంచాటేసారని కొండేపాటి సుబ్బారావు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికీ వ్యవసాయ భూమిని వ్యర్థంగా వదిలేసి, రైతుల సందేహాలను నివృత్తిచేయకుండా అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు తప్పించుకుతిరుగుతున్నారన్నారు. వ్యవసాయాన్ని అత్యంత గౌరవంగా, పవిత్రంగా భావించే తమ భూములను స్థానిక నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నారాయణల మాటలు నమ్మి, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని రాజధాని నిర్మాణానికి భూమలను అప్పగించామని రైతు ఉంగరాల ఖాజా అన్నారు. అయితే మూడు నాలుగు నెలల్లో మీకిచ్చే ఫ్లాట్లను చూపిస్తామని డిసెంబరునాటికి రోడ్లు, డ్రైనేజ్, కరెంట్, మంచినీటి సౌకర్యాలు అభివృద్ధిపరచిన ఫ్లాట్లను ఇస్తామన్నారని, అంతే కాకుండా అభివృద్ధి పరచిన రైతు స్థలాలో నిర్మాణాలు జరుపుకొనే వారికి ప్లానింగ్ అప్రూవల్ ఫీజులు మినహాయిస్తామన్న మంత్రులుఇప్పుడు స్పందించడం లేదన్నారు. జరీభూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి 1000 గజాల రెసిడెన్షియల్ ఏరియాగా, 450 గజాలు కమర్షియల్ ఏరియాగా మూడు నాలుగు నెలల్లో కెటాయిస్తామన్నారని మహిళా రైతు ముదిగొండ వాణి చెతూ, వివరాలు ఏమికావాలన్నా సీఆర్‌డీఏలో తెలుసుకోవచ్చున్నారని అయితే ప్రస్తుతం ఎవ్వరూ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని... ఏం జరుగుతుందో ఎవ్వరికీ తెలియడంలేదని, తమకు చేసిన వాగ్ధానాలపై స్థానిక నాయకులను నిలదీస్తే తమ ఆధీనంలో ఏదీ లేదని అన్నీ ముఖ్యమంత్రే చూసుకుంటున్నారంటున్నారని ఆమె తెలిపారు. సీఆర్‌డీఏ ఛైర్మన్‌గా సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైస్ ఛైర్మన్‌గా మంత్రి నారాయణ, మంత్రి ప్రత్తిపాటి పుల్లారావులు ఉన్నారని అయితే వారు ఒకరికొకరు పొంతన లేని ప్రకటనలిస్తున్నారని ఆమె వాపోతున్నారు. జనవరి, ఫిబ్రవరి నాటికి రైతులకు భూముల కెటాయింపు జరుగుతుందని వారు తెలుపుతున్నారన్నారు. భూములను తమకు ఎప్పుడు ఎక్కడ కెటాయిస్తారో తెలపాలని, అలాగే పంటభూములను వృధాగా పడిఉండకుండా తమను సాగు చేసుకోనివ్వాలని వారంతా కోరుతున్నారు. దీనిపై ఏం మాట్లాడాలన్నా తమకు అధికారులు గాని, నాయకులు గాని ఎవ్వరూ అందుబాటులో ఉండటం లేదని రైతులు వాపోతున్నారు.

నేను ప్రభుత్వానికి భూములివ్వలేదు. స్వతంత్ర్యంగా వ్యవసాయం చేసుకుంటున్నా.....ప్రస్తుతం అరటి, క్యాబేజీ,క్యారెట్ పండుతున్నాయన్నారు లింగాయపాలెంలోని

**వంద ఎకరాల రైతు చిట్టిబాబు...**

వ్యవసాయభూములను ప్రభుత్వం తీసుకున్న తరువాత విజయవాడలో హోటల్‌నడుపుకుంటున్నానని, వృధాగా పడిఉన్న భూములను చూస్తే అనాదరణకు గురైన తల్లిని చూస్తున్నంత బాధ కలుగుతుందని, కంద, ఉల్లి, క్యాబేజీ లాంటి స్వల్పకాలిక పంటలైననా అనుమతించాలని కోరుతున్నారు.



కొండెపాటి సుబ్బారావు

ల్యాండ్ పూలింగ్‌లో రాజధాని నిర్మాణంకోసం ఇచ్చామని మేము ఎక్కడ భూములిచ్చామో అక్కడే మాకు నివాస స్థలాలివ్వాలని, మంత్రి పుల్లారావు నేలపాడులో ఇస్తామని ప్రకటించారని అయితే దానికి మేము ఒప్పుకోమని రైతు ఖాజా చెప్పారు. నిమ్మతోటలో 15 ఏళ్లక్రితం ఇల్లుకట్టుకొని నివసిస్తున్నామని, అయితే అది సీఆర్‌డీఏ పరిధిలో ఉండటంతో దాన్ని బాగుచేయించుకోవాలో వద్దో కూడా అర్థం కావడం లేదని రాజధాని వార్తలకు తెలిపారు.



ఉంగరాల ఖాజా

ఎకరం భూమితో పాటు మరో పది ఎకరాలను కౌలకు చేసేవారిమని,ఉన్న ఎకరం భూమిని ల్యాండ్‌పూలింగ్‌లో రాజధాని నిర్మాణంకోసం ప్రభుత్వానికి అప్పగించామని, ఇప్పుడు పనిలేక పిల్లల పోషణ భారంగా మారిందని మహిళా రైతు వాణి వాపోయారు. ప్రస్తుతం మొక్కజన్న పండించడానికైనా అధికారులు అనుమతినివ్వాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు.



ముదిగొండ వాణి

# బంగ్లాపై భారత్ గెలుపు

## అండర్ 19 ముక్కోణపు సిరీస్‌లో భారత్ బోణి



కోల్‌కతా : భారత్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల అండర్ 19 క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో భారత్ శుక్రవారం శుభారంభం చేసింది. జాదవ్‌పూర్ యూనివర్సిటీ కాంప్లె క్స్ మైదానంలో బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో అవేశ్ ఖాన్ బౌఇలింగ్‌లో విజృం భించడంతో భారత్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 45.3 ఓవర్లలో 158 పరుగులకు ఆలౌటైంది. సుందర్934), జీషాన్ అన్సారీ (34)లు మినహా మిగిలిన వారు విఫలమయ్యారు. మిరాజ్ 3, హలీమ్, షావోస్ తలా రెండు వికెట్లు తీశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ 22 ఓవర్లలో 76 పరుగులకు కుప్పకూలింది. షఫీయల్ (26) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే వికెట్ తీసిన అవేశ్‌ఖాన్ తర్వాత వరుస ఓవర్లలో వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో భారత్‌కు 5 పాయింట్లు లభించాయి.

# ర్యాగింగ్ భూతానికి అడ్డుపడేదెప్పుడు

**రావా ప్రతినిధి :** ర్యాగింగ్ గత కొన్నేళ్ల నుంచి తెలుగునోట వినిపించన పదం...కాని గత కొద్ది నెలల నుంచి అన్ని యూనివర్సిటీల్లో ఆ పదం వినిపిస్తోంది.మరీ ముఖ్యంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో రిషితీశ్వరి ఆత్మహత్య ఉదంతంతో వెలుగులోకి వచ్చిన ఆ ర్యాగింగ్ భూతం..తాజా హైదరాబాద్ కు చెందిన ఓ లాయర్ కొడుకు ఆత్మహత్య తో ఆ ర్యాగింగ్ విద్యార్థినీ, విద్యార్థులను ఏ విధంగా పట్టిపీడిస్తోందో ఓ మచ్చు తునక.దాదాపు మూడు దశాబ్దాల క్రితం దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తీసిన శివ చిత్రం ర్యాగింగ్ తో కళాశాలలో రౌడీయిజం ఎలా వేళూనుకుందో తెలియ చెప్పింది. రాజకీయ పరంగా తీసుకున్న నిర్ణయాలతో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పడ్డ నప్పటి నుంచి ఒక్కో దారుణాలు వెలుగులోకి రావడంతో ప్రసార మాధ్యమాల పోకడలతో రెండు రాష్ట్రాలతో పాటు వాట్స్‌ప్,ఫేస్ బుక్ ల ద్వారా సెకన్లలో యావత్ ప్రపంచానికి తెలుస్తోంది. రాష్ట్ర పునర్వభిజన చట్ట ప్రకారం ఏపీ,తెలంగాణలుగా ఉమ్మడి రాష్ట్రం విభజింపబడిన, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పాలన ఏలుతున్న తరుణంలో తెలంగాణక్రప్రాంతానికి చెందిన రిషితీశ్వరి గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో

# ఉగ్రభూతానికి అంతం లేదా..?

ప్రపంచాన్ని నేడు ఉగ్రవాద భూతం వణికిస్తోంది. దేశాలు ఏవైనా, సంస్థలు పేర్లు వేరైనా అంతిమంగా నరమేధం మాత్రం సాగిపోతోంది. అగ్రరాజ్యం మొన్న అమెరికా, నిన్న భారత్, నేడు ఫ్రాన్స్, మాలి ఉగ్రవాదుల దాడులకు సాక్ష్యాలుగా మారుతున్నాయి. ఒకవైపు ఆధునికత, సాంకేతికత అనూహ్యంగా పరుగులు పెడుతోంది. అనేక దేశాలు అభివృద్ధికి కొత్త నిర్వచనాలు ఇస్తున్నాయి. మానవ విలువలు, మానవత్వం మరింత పెరగాల్సిన సమయంలో దయా, కరుణా లేకుండా నిర్ధాక్షిణ్యంగా వందలాదిమంది ప్రాణాలను బలిగొంటున్న తీరు మానవత్వానికి మచ్చగా మారుతున్నాయి. ఉగ్రవాద భూతానికి అడ్డుకట్ట వేసే పరిస్థితి కనిపించడం లేదు. ఐక్యరాజ్యసమితి ప్రేక్షక పాత్రకు పరిమితమైంది. ఏ దేశంపై ఎప్పుడు ఉగ్రవాదులు పంజా విసురుతారో అర్థం కాని స్థితి నెలకొంది. అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన పాశవిక దాడిని, భారత్‌లోని తాజ్ హోటల్‌లో జరిగిన దాడులను ఇప్పటికీ ప్రపంచం మరచిపోలేదు. పారిస్‌లో ఇటీవల జరిగిన నరమేధంతో ప్రపంచం మరోసారి ఉలిక్కి పడింది. ఈ ఘటనలో 120 మంది దుర్మరణం చెందారు. ఆ దాడి జరిగి వారం కూడా గడవకముందే మాలీలో ఓ హోటల్‌లో ఉగ్రవాదులు పలువురిని బంధించి భీభత్సం సృష్టించారు. దాదాపు 30 మంది వరకు ఈ ఘటనలో మృతి చెందారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఉగ్రవాదంతో బలైపోతున్న అమాయకుల సంఖ్య పెరిగిపోతోంది.

***పదిహేనేళ్లలో పదిరెట్లు మరణాలు***

గత పదిహేనేళ్లలో ఉగ్రవాదం కారణంగా బలైపోతున్న వారి సంఖ్య ఏకంగా పదిరెట్లు పెరిగింది. 2000వ సంవత్సరంలో ఉగ్రవాద దాడుల్లో 3,329 మంది మరణిస్తు, 2014లో ఆ సంఖ్య 32,658కి పెరిగిపోయింది. 2000 నుంచి 2015 మధ్యలో లక్షన్నరమంది బలైపోయారు. మూడు వంతుల దాడులను ఐదు సంస్థలే చేశాయి. ప్రపంచంలోని 123 దేశాలు ఉగ్రవాద రక్త దాహాన్ని చవిచూస్తున్నాయి. ప్రధానంగా మధ్య ఆసియా, ఉత్తర ఆఫ్రికా, దక్షిణాసియా, సబ్‌సహారన్ ఆఫ్రికాలు ఉగ్రవాద కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి.

***ప్రపంచానికి సవాలు విసురుతున్న ఐఎస్‌ఐఎస్***

ఇస్లమిక్ తీవ్రవాద సంస్థలు ప్రపంచ దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రధానంగా ఐఎస్‌ఐఎస్ ఇటీవల కాలంలో విస్తృతంగా నెట్‌వర్క్‌ను పెంచుకుంది. అమాయకులైన ముస్లిం యువకులను వివిధ మార్గాల ద్వారా ఉగ్రవాద రొంపిలోకి లాగి వారిని రెచ్చగొట్టి ప్రపంచం దేశాలపైకి వదులుతోంది. ఒకప్పుడు ఇస్లామిక్ దేశాల ఆర్థిక సాయంతో కార్యకలాపాలు సాగించిన ఐఎస్ నేడు కోట్ల కొద్దీ ఆదాయాన్ని వివిధ మార్గాల ద్వారా సమీకరించుకోవడం విస్తుగొలుపుతోంది. కిడ్నాప్‌లు, దోపిడీలు, బెదిరింపులు తదితర మార్గాల ద్వారా ఆర్థికంగా బలోపేతం అయ్యింది. భారత్ కొన్నేళ్లుగా ఉగ్రవాదంతో ప్రపంచానికి ఉన్న ముప్పును వివిధ అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావిస్తూ అన్ని దేశాలు ఉగ్రవాదం అణచివేతకు సహకరించాలని కోరుతోంది. అయినా ఇన్నాళ్లూ పెడచెవిన పెట్టిన ప్రపంచదేశాలకు ఉగ్రవాదం పెచ్చరిల్లడం వల్ల ఏమి జరుతుందో ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నాయి.

***చైతన్యమే మార్గం..***

ఉగ్రవాదాన్ని కేవలం తుపాకులతో అణచివేయాలని అనుకోవడం కలే. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఉన్న ఉగ్రవాదానికి అనేక నేపథ్యాలు

DTE

DECCAN TOBACCO
(Export House Recognised by Government of India)
Opp.Sankara Eye Hospital, NH-5,
PEDAKAKANI-522 509, Guntur Dist.,
Andhra Pradesh, India
Phone: 0863-2231184
E-Mail: info@deccantobacco.com

&

MOHAMMED KHAN & SONS JEWELLERS
Gold & Diamond Jewellery Merchants
5-37-221, 4th Line, Brodiepet, Guntur
- 522 002, 0863 - 2230046, 2233213
VIJAYAWADA | RAJAHMUNDRY |
KAKINADA | HANUMAKONDA |
VISAKHAPATNAM

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక
రాజధాని వార్తలు

# కలం

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అగాధం

రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ తిండి, విద్య, ఉపాధి, వైద్యం అందించడం ప్రభుత్వ కనీస కర్తవ్యం. అయితే ప్రజల ప్రాథమిక అవసరాలను గుర్తించడంలో నాయకులు ఘోరంగా విఫలమవుతున్నారు. దీంతో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య రోజురోజుకూ అంతరం పెరుగుతూనే ఉంది. ఎన్నికల వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి, గద్దెనెక్కిన తరువాత ప్రభుత్వంతన ప్రాధాన్యతలు మార్చుకుంటోంది. రోజువారీ సామాన్యప్రజల ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వ పెద్దలు గాలికొదిలేశారు. జీతాలు పెరగకపోయినా పప్పు, ఉప్పు, కూరలతో పాటు నిత్యావసర సరుకులన్నీ నాలుగింతలు పెరిగినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ప్రభుత్వ ప్రాధాన్యత ఎంతవరకు రాజధాని నిర్మాణం పైనే ఉంది. దీనికి రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. రాజధాని అవసరమే కావచ్చు. కాని అంతకంటే ముందు నిత్యావసర సరుకులను ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. రాష్ట్రంలో పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. మిగిలింది కాస్త వరదల్లో దెబ్బతింది. దీంతో నిత్యావసర వస్తువులు కొనేందుకు సామాన్యుల గుండెలు అదురుతున్నాయి. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, డీఎస్సీ, పోలీసు ఉద్యోగాలు భర్తీలు చేస్తామన్నారు. అయితే అవేమీ జరగక పోగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను కూడా తొలగించారు. 'బాబు రావాలి జాబు రావాలి' అంటే యువతరం పొంగిపోయింది. కాని ఉపాధి అవకాశాలు కలిగించే రంగాలను గుర్తించడంలో కూడా ప్రభుత్వం ఉదాసీనత కనబరుస్తోంది. లక్షలు వెచ్చించి చదువుకొని తల్లిదండ్రులకు భారంగా మారడంతో యువత నిరాశలోకి జారుకుంటోంది. మధ్యతరగతి, ఉన్నత మధ్య తరగతి వర్గాల పిల్లలు విదేశాల్లో ఉద్యోగాలు చేసుకుంటుండగా, చదువుకొని సరైన ఉపాధి కల్పనలేక పేద, దిగువ మధ్యతరగతి వర్గాలు ఆవేదన చెందుతున్నాయి. చిన్న చిన్న ఉద్యోగాలకు సైతం పోస్టు గ్రాడ్యుయేట్లు, ఇంజనీరింగ్ విద్యార్థులు పోటీ పడుతున్నారు. పరిస్థితులు ఏ మాత్రం ఆశావహంగా లేకపోవడంతో నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడుతోంది. వీరిలో నైపుణ్యాలను పెంచి సమాజానికి ఉపయోగ పడేవిధంగా మలచవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. నిజానికి వ్యవసాయ రంగంలో ఉపాధి కల్పనలు పెంచడం ఏమంత కష్టంకాదు. రోజురోజుకు వ్యవసాయ భూమి విస్తీర్ణం తగ్గిపోతోంది. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంట దిగుబడులు పెంచడం ద్వారా యువతకు మార్గదర్శకత్వం వహించవచ్చు.రాష్ట్రంలో సగానికి పైగా ప్రజల ఆదాయ వనరు వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లో ఉద్యోగాలను సృష్టించడం ద్వారా ఉపాధితోపాటు ఆహార భద్రతను కూడా పెంపొందించవచ్చు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల్లో బ్యాక్‌లాగ్, ఖాళీ అయిన ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. కోచింగ్ సెంటర్లలో చదువుకునే ఆర్థిక స్థోమత లేనందున ప్రభుత్వమే ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని దిగువ మధ్యతరగతివారు కోరుతున్నారు. యువత ఉపాధికల్పనకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. కార్పొరేట్ విద్యావిధానంతో విద్యార్థులు విపరీతమైన మానసిక సంఘర్షణకు, మనోవ్యధకు గురవుతున్నారు. మార్కులను బట్టి తరగతులుగా విభజించడం, చదువులో వెనకబడితే వారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోకుండా వారిని మానసికంగా కుంగదీస్తున్న విధానాలకు ప్రభుత్వం చరమగీతం పాడాలి. ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వాలు పనిచేయడంతో రాష్ట్రం ఏమాత్రం అభివృద్ధి చెందదు సరికదా భావితరాలు నిరాశతో భవిష్యత్ అంధకారం అవుతుందని గుర్తించాలి. వైద్యం కార్పొరేట్ పాలు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, రోగులకు ఉచిత సేవలందించాలి. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం అన్నా సామాన్య జనం వాటి వైపునకు వెళ్లటానికి జంకుతున్నారు. మన ప్రభుత్వం ...మన ఆసుపత్రి అనే నమ్మకాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా కలిగించాలి. విద్యా, వైద్యం ప్రయివేటు పరం చేసి ప్రజల జేబులను ఖాళీ చెయ్యడం, వారిపై భారం పెంచడం సరికాదు. ఇప్పటికైనా పాలకులు ప్రజల తక్షణ అవసరాలను గుర్తించి, విద్యావంతుల, మేధావి వర్గాల నుంచి సహాయ సహకారాలతో సవాళ్లను అధిగమించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# తుర్లపాటీయం

ఆ బిరుదు సన్మానం రోజున శ్రీ అక్కినేనికి ఇచ్చే సన్మాన పత్రంలో చేర్చి ప్రదానం చేయాలని, సన్మాన పత్రం కూడా నేనే రాయాలని, ఆ నాటి సభకు ముఖ్య అతిథిగా వచ్చే డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ద్వారా శ్రీ నాగేశ్వరరావుకు ప్రదానం చేయాలని నిర్ణయించారు.

విజయవాడ గాంధీజీ మునిసిపల్ హైస్కూలులో బ్రహ్మాండమైన సన్మాన సభ. డాక్టర్ గోపాల రెడ్డి, ఆంధ్ర, ఆంధ్రేతర చలనచిత్ర రంగాల ప్రముఖులు, వేలాది ప్రజలు పాల్గన్నారు. తీరా అక్కినేనికి బిరుదు ప్రదాన సన్మాన పత్రాన్ని నేను చదివే సమయానికి సభను చెల్లాచెదురు చేసే గాలి వాన! షామియానాలు కూలిపోక ముందే అందరం తలక చోటకు తలదాచుకోడానికి చెదిరిపోయాం. అందరితో పాటు నాకు తీవ్రమైన ఆశాభంగం! అలాంటి "దబాటు వానలు" ఎక్కువసేపు ఉండవు. అందులోను అది ఆగష్టు నెల. శ్రావణ మాసం. వర్షాలకేమి లోటు. ఇప్పటి వలె అప్పట్లో వర్షాల కోసం వరుణ పూజలు, యజ్ఞయాగాదులు చేయవలసిన అవసరం ఉండేది కాదు. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఇట్టే వర్షంపడి, అట్టే తెరపి ఇచ్చేది. ఒక్క రోఉలోనే వచ్చే వాన, వెలిసేవాన! ఎన్ని సార్లో!

మరి, అక్కినేని సన్మాన సభను అర్ధంతరంగా ముగించవలసి వచ్చింది కదా! ఆ రోజు రాత్రి ఆంధ్ర ఫిలిం చాంబర్ వారు శ్రీ అక్కినేని గౌరవార్థం గాంధీ నగర్‌లోని ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్ హాలులో విందు ఏర్పాటు చేశారు. ఆ విందు సభలోనే సన్మాన పత్రాన్ని నేనే చదవి, శ్రీ గోపాలరెడ్డి ద్వారా శ్రీ నాగేశ్వరరావుకు సమర్పించాలని ఆహ్వాన సంఘం వారు నిర్ణయించారు.

అందరూ భోజనం చేస్తున్నారు. తీరా నేను సన్మానపత్రం చదవడం ప్రారంభించేసరికి కరెంట్ పోయింది. అయినా, నేను బెంబేలు పడలేదు. సన్మానపత్రం రాసింది నేనే కాబట్టి, చీకట్లో అయినా దానిలో ఏమున్నదో చూడకుండా చెప్పగలను. అందువల్ల "చేతికి, నోటికి మధ్య అడ్డం లేదంటారు. మీరు చేతి భోజనం చేస్తూ చెవులు మాత్రం నాకివ్వండి.!" అని సన్మాన పత్రం ఆ సాంతం చదవినట్లు నటించి, శ్రీ గోపాల రెడ్డి ద్వారా శ్రీ నాగేశ్వరరావుకు సమర్పించాం.

ఇదీ అక్కినేనికి 'నట సామ్రాట్' బిరుదు ప్రధాన గాధ. ఆ బిరుదు 'ప్రసవం' అన్ని అవాంతరాల మధ్య జరిగింది. అయితే నేమి, 'నట సామ్రాట్' అంటే నాగేశ్వరరావు. నాగేశ్వర రావు అంటే 'నట సామ్రాట్' రెండూ పర్యాయ పదాలైపోయినాయి.

శ్రీ అక్కినేని రెండు, మూడు సభలలో ఏమన్నారంటే "ఆ రోజులలో సినీ నటులకు పిల్ల నివ్వడానికి చాలా మంది ముందుకు వచ్చేవారు కాదు. సినిమాలలో వేషాలు వేసే వారికి అప్పటిలో ఇప్పటి అంతగా "గ్లామర్" విలువ ఉండేది కాదు. అలాంటి పరిస్థితులలో ఈ నట సామ్రాట్ బిరుదు సినీ నటుల విలువను పెంచింది. సినీ కళాకారులు కూడా గౌరవనీయులు అన్న భావనను విస్తరించింది." అన్నారు.

శ్రీ అక్కినేనికి "పద్మభూషణ్" అవార్డు వచ్చినప్పుడు విజయవాడలో పెద్ద ఎత్తున సన్మానం జరిగింది. "ఈ పద్మ భూషణ్ కంటే నాకెప్పుడో ఈ విజయవాడ ప్రజలు ప్రదానం చేసిన "నట సామ్రాట్" బిరుదుకే నా దృష్టిలో విలువ ఎక్కువ." అని ఆ సభలో అక్కినేని అన్నారు. ఢిల్లీలో శ్రీ అక్కినేనుఇ పాల్గన్న ఒక సభలో అప్పటి ప్రధాని వాజ్‌పేయి "నట సామ్రాట్" బిరుదును గురించి ప్రస్తావించారు. బహుశా ఏ నటునికి ఉన్న బిరుదైనా నాగేశ్వరరావుకు నట సామ్రాట్ వలే వారి పేరులో భాగం కాలేదు!

ఆ బిరుదుకు శ్రీ అక్కినేని ఎంత విలువ ఇచ్చారంటే, ఆయనకు ఆ బిరుదు ప్రదానం జరిగి 2007 ఆగస్టుకు 50 సంవత్సరాలు పూర్తయినాయి. అంటే నట సామ్రాట్ బిరుదుకు అది స్వర్ణోత్సవ సంవత్సరం. ఆ సందర్భంగా శ్రీ అక్కినేని నన్ను హైదరాబాద్ ఆహ్వానించి, పాత్రికేయులు, సినీ ప్రముఖుల సమక్షంలో సన్మానం చేశారు. ఆ సభకు ముఖ్య అతిథిగా ప్రఖ్యాత సినీ దర్శకులు 'కళా తపస్వి' శ్రీ కె. విశ్వనాథ్ హాజరయ్యారు.

మూడు 'పి'లు సిని ప్రపంచంతో నాకు గల ఈ సబంధం, అనుబంధాలను గమనించి 1978లో నేను అధికార భాషా సంఘం సభ్యుడిగా నియమించబడిన సందర్భంగా విజయవాడలో జరిగిన అభినందన సభలో ముఖ్య అతిదిఘా విచ్చేసిన ఆ సంఘం అధ్యక్షులు శ్రీ వందేమాతరం రామ చంద్రరావు మాట్లాడుతూ "తుర్లపాటి ఇంత ఉన్నతికి రావడానికి మూడు 'పి'లు కారణమని నా అభి.ప్రా యం. ప్రెస్(పత్రికలు), పిక్చర్ (సినిమా రంగం), ప్లాట్ ఎ్హా వ్ ం ( వే ది క ్పై ఉపన్యాసాలు) అన్నారు.



శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రముఖ పార్లమెంటేరి యన్, మహా మేధావి. కవి, గ్రంథ రచయిత. నీతి నిజా యితీలకు మరో పేరు. "మర్యాద మన్ననలు, సంస్కృతి సభ్యతలు ఆయనలో మూర్తీభవించిన" వని ఒకసారి ఇంగ్లీషు దిన పత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వ్రాసింది.శ్రీ తెన్నేటి ఆంధ్ర రాష్ట్ర ప్రథమ మంత్రివర్గంలో ఆర్థిక, న్యాయశాఖల మంత్రి.


మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం మంత్రివర్గంలో (1946-47) చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీ. విశాఖపట్నం నుంచి ఆయన రెండు, మూడు సార్లు లోక్‌సభ సభ్యులుగా ఎన్నికైనారు. "ఆంధ్రకేసరి" ప్రకాశం గారికి ఆయన అత్యంత సన్నిహిత సహచరుడు. ప్రకాశం గారు రోమన్ హీరో జూలియస్ సీజర్ అయితే, తెన్నేటిని మార్క్ ఆంటోనీతో పోల్చవచ్చు. అలాంటి ఆయన షష్టిపూర్తి మహోత్సవాన్ని ఆయన అభిమానులు విశాఖపట్నంలో జరపదలచినపుడు అక్కడి పాత్రికేయులు అందుకు సంబంధించిన వార్తలకు తగినంత ప్రచారం ఇవ్వడం లేదని ఆ షష్టిపూర్తిని తలపెట్టిన పెద్దలు భావించారు. ఎంత గొప్ప వాడైనా, తన స్వగృహంలోను, తన స్వస్థలంలోను ఆయన గొప్పతనాన్ని అంతగా గుర్తించరు. అందు వల్లనే " ఏ గతి రచియించితేని సమకాలము వారు మెచ్చరే కాదా!" అంటూ చేమకూరి వెంకట కవి వాపోయాడు.బహుశా ఆ గొప్పవాడి గోత్రాలు, బలహీనతలు, లోపాలు స్థానికులకు బాగా తెలిసి ఉండడం ఇందుకు ఒక కారణం కావచ్చు. అయితే, తెన్నేటి వారి చరిత్ర "తెరిచిన పుస్తకం". స్వచ్ఛమైన ధవళ వస్త్రం వంటిది. రాజకీయ రంగం లో ఎన్నో ఉత్తమ సంప్రదాయాలకు ఆంధ్రలో ఆయన ఆద్యులు, ఒక పార్టీ టిక్కెట్టు పై ఎన్నికై మరో పార్టీలో చేరిన వారు వెంటనే తమ సభ్యత్వానికి రాజీనామా చేసి, తిరిగి ఇండిపెండెంట్ గానో, కొత్త పార్టీ టిక్కెట్టు పైనో పోటీ చేసి గెలవాలన్న సంప్రదాయాన్ని 1951 లో తాను కాంగ్రెస్ నుండి రాజీనామా చేసినపుడు నెలకొల్పారు.

అలాంటి మహనీయుని షష్టిపూర్తి మహోత్సవానికి తగినంత ప్రచారం అక్కడ పాత్రికేయులివ్వడం లేదని, విశాఖపట్నానికి ఎక్కడో సుదూరాన గన్నవరం లో వుంటున్న నన్ను షష్టిపూర్తి కమిటీకి ఒక ప్రధాన కార్యదర్శిగా **(సశేషం)**

## ఐపీటీఎల్ నుంచి తప్పకున్న మైక్రోమ్యాక్స్

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ ప్రీమియర్ టెన్నిస్ లీగ్ (ఐపీటీఎల్)లో ఇండియన్ ఏసెస్ ప్రాంచైజీ నుంచి మైక్రోమ్యాక్స్ తప్పకుంది. ఈ జట్టులో 60 శాతం వాటా ఉనన ఈ కంపెనీ ప్రస్తుత సీజన్ నుంచే గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకుంది. తొలి సీజన.ఎలో రూ.24 కోట్ల భారీ నష్టం రావడంతో మైక్రోవ్యాక్స్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఏ లీగ్‌లో అయినా ప్రారంభ సీజన్‌లో నష్టాలు రావడం సహజమేనని నిర్వాహకుడు మహేశ్ భూపతి తెలిపారు. తమకు రావలసిన రూ.18.5 కోట్ల బకాయిలను చెల్లించాల్సిందిగా మైక్రోమ్యాక్స్‌కు భూపతి లాయర్లు సెప్టెంబరులో లీగల్ నోటీసులు పంపడంతో వ్యవహారం ముదిరింది.

## సాక్ష్యాలుగా మారుతున్న సెల్ఫీలు!



**రావా ప్రతినిధి, హైదరాబాద్ :** కొత్త పోకడలతో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపు చ్చుకుంటున్న యువత దానిని పెడదోవలో ఉపయోగిస్తుందనడానికి జరిగిన ఘటనలే తార్కాణం. నాడు కరీంనగర్ విద్యార్థి, నేడు హైదరాబాద్ బీటెక్ విద్యార్థి. మరో వైపు ఓ కరాటే ఫైటర్. సెల్ఫీతో తమ బాధను వ్యక్తపరుస్తూ తనువు చాలించడం విచారకరమైన ఘటనలే. కరీంనగర్‌కు చెందిన విద్యార్థిని కళాశాల యాజమాన్యం ఫీజు చెల్లించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆర్థిక స్థోమత లేక యాజమాన్యానికి చెప్పినా.. పట్టించుకోకపోవడంతో సెల్ఫీలో ముచ్చటించి ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన రెండు ఘటనలూ ఆ రకానికి చెందినవే. నిజాంపేటకు చెందిన బీటెక్ విద్యార్థి తాను చదువుతున్న కళాశాలలో సీనియర్ విద్యార్థులు పెట్టిన వేధింపులను లేఖ రూపంలో వాటాప్స్ ద్వారా పంపి ఇంటికి వచ్చి తనువు చాలించాడు. సికింద్రాబాద్‌కు చెందిన కరాటే మాస్టర్.. పుట్టింటికి వెళ్లిన భార్య కాపురానికి రాకపోగా తాను పనిచేస్తున్న పోలీస్‌శాఖకు చెందిన ఓ కానిస్టేబుల్‌ను పెళ్లి చేసుకుంటానని చెప్పి భర్తను విడాకులు కోరిన ఘటనకు ఆవేదన చెంది సెల్ఫీలో తన గోడును చెప్పుకుని పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పై మూడు ఘటనలూ అందివస్తున్న సెల్‌ఫోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మృతి చెందిన వారంతా 30 ఏళ్లలోపు వారు కావడం విశేషం. గతంలో జేబులో పెన్ను ఉంటే.. గొప్పుగా ఫీలయ్యే ప్రజానీకం.. నేడు దాని స్థానంలో సెల్‌ఫోన్ లేకపోతే జీవనం గడపలేని స్థితి. తినడానికి తిండి లేపోయినా.. నాలుగు వందల పెట్టి జేబులో సెల్‌ఫోన్ పెట్టుకుని కాలం వెల్లదీస్తున్న వారెందరో.. అయితే ఆ సెల్‌ఫోన్‌లోనే వాటాప్స్, నెట్లతో ఫోన్లు రావడం, ఇంట్లోనే సెల్‌ఫోన్లలో తమ గోడును వెల్లబోసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కరీంనగర్ విద్యార్థి అయినా, నిజాంపేట విద్యార్థి అయినా.. ఇంకే రాష్ట్ర విద్యార్థి అయినా.. విప్లవాత్మకంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రాణాలను తీసుకుంటు న్నారు. సెల్‌ఫోన్ అనేది తక్షణ సమాచారం చేరవేయడమే గాక, దానిని అవకాశంగా మార్చుకుని ఆత్మహత్యలకు పాల్పడడం అన్న అంశంపై అటు సాంకేతిక నిపుణులు ఇటు మానసిక వైద్య నిపుణులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.



తాడేపల్లి బైక్ చోరీ కేసులో ఆరు బైకులతో పట్టు బడిన ఇద్దరు నిందితులను మీడియాకు చుపుత్ను తాడేపల్లి పోలీసులు

## అంతం లేదా...?

(మొదటి పేజీతరువాయి)

ఉన్నాయి. స్థానిక పరిస్థితులు, వెనుకబాటు, సామాజిక కారణాలు, దేశాల మధ్య వైరాలు, మత విశ్వాసాలు ఇలా అనేక అంశాలు ఉగ్రవాదులను ప్రభావితం చేస్తున్నాయి. ఈ ఉగ్రవాద సంస్థలన్నింటినీ ఒకే గాటన కట్టడం కూడా సరికాదు. ఉగ్రవాదాన్ని రూపుమాపడం కేవలం చైతన్యం ద్వారానే సాధ్యం. ఇందుకు దేశాలు ఉగ్రవాద మూలాలను అన్వేషించి వారికి పరిష్కారాలను వెదకాల్సి ఉంటుంది. ఉగ్రవాదంవైపు వెళుతున్న వారిలో అత్యధికులు యువకులు. ఉపాధి కోసమే ఎక్కువమంది అడ్డదారిని ఎంచుకుంటున్నారు. ప్రభుత్వాలు యువతకు సరైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని సరైన మార్గంలో పెట్టాల్సిన అవసరం ఉంది. మరోవైపు ఉగ్రవాద నిర్మూలనకు ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను కూడా అమలు చేయాల్సి ఉంది.

## ర్యాగింగ్ భూతానికి అడ్డుపడేదెప్పుడు

(మొదటి పేజీతరువాయి)

చదువుతుండగానే సహచర విద్యార్థి,విద్యార్థినీలు చేసిన వేధింపులకు బలై లెటర్ రాసి మరీ కన్నవారికి దూరైమంది. ఆ ఘటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని కుదిపేయడంతో స్వయంగా యూనివర్సిటీ డీన్ ను సస్పెండ్ చేసి ప్రభుత్వం నామమాత్రపు చర్యలు దులుపుకుందనే చెప్పాలి. ఆ తర్వాత విజయవాడలో ఓ విద్యార్థిని,గుంటూరు జిల్లా మంగళగిరిలో మరో ఇంటర్ విద్యార్థిని ఇప్పుడు బీటెక్ చదువుతున్న వెంకటకృష్ణ చైతన్యలు వరుసగా ఆత్మహత్యలు చేసుకుని కన్నవారికి కడుపు కోతను మిగుల్చుతున్నారు. చెన్నై సత్యభామ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నత కుటుంబానికి చెందిన బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న వెంకటకృష్ణను కన్నవారు కొడుకు అబీష్టం మేరకే అతగాడి ఇష్టాయిష్టాలకనుగుణంగా చదివిస్తున్నారు కూడ. కొడుకు నిర్ణయంతోనే చెన్నై సత్య ఇంజనీరింగ్ కళాశాలలో చేర్పించినా..అనుక్షణం అతగాడి యోగ క్షేమాలను తెలుసుకుంటున్నారు. అమ్మ,నాన్న,అన్నయ్యలే ప్రాణమైన వెంకట కృష్ణ ను సీనియర్ విద్యార్థుల వేధింపులను తట్టుకోలేకపోయాడు.ఒకానోక సందర్భంలో ఆ సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ చర్యల కారణంగా దెబ్బలు తిన్న వెంకటకృష్ణ సంగతిని మరో విద్యార్థి ద్వారా తెలుసుకు్ను కన్న తండ్రి ప్రశ్నించినా ఏమీ లేదని చెప్పి కన్నవారిని బాధ పెట్టడమెందుకని ఊరుకోవడం వారి మీద ప్రేమే. సాంకేతిక పరికరాలైన ఐఫోన్ వంటిని కొనిచ్చిన తండ్రి, కొడుకు యోగక్షేమాలను తెలుసుకుంటున్నా.... కన్నవారి మీదున్న ప్రేమ,అభిమానంతో కళాశాలలో జరుగుతున్న సీనియర్ వేధింపుల ను చెప్పలేక తన మదిలోనే ఉంచుకుని లోలోపల బాధకు గురయ్యే ఘటనలను అతగాడు రాసిన లేఖను చదివితే గాని తెలుసుకో లేక పోవడంతో దారుణమైన అంశం. విద్యార్థి దగ్గరున్న డబ్బుల వ్యవహారాన్ని గమనించిన సీనియర్ విద్యార్థులు...ఆ ఆలోచనతోనే తరచూ వెంకట కృష్ణను వేధించేడమేకాక....చెల్లెలు వరుసైన అమాయితో సంబంధం కట్టడమనే అంశాన్ని పరిశీలిస్తే కళాశాలలో విద్యార్థినీ ,విద్యార్థుల చదువుల వ్యవహారం ఏలా నడుస్తుందో తెలుస్తోందనే చెప్పాలి.కన్న కొడుకు ప్రయోజకుడై తన కాళ్ల మీద నిలబడటానికి శాయశక్తుల కృషి చేస్తున్న కన్నవారు..వెంకట్ కృష్ణ చైతన్య విద్యార్థి రాసిన లేఖను, పరిగణనలోకి తీసుకోవాలి. కేవలం డబ్బుంటే సరిపోదని గుర్తించడంతో పాటు కడుపున పుట్టిన పిల్లల బాగోగులను చూడాల్సిన బాధ్యతతో పాటు..వారి లక్ష్యాలను నెరవేర్చేలా పిల్లలను చదివించుకోవాలి. కొడుకు అభీష్టం మేరకు కళ్ల ముందు కాకుండా దూర భారాన ఎక్కడో పెట్టి ప్రయోజకుని చేద్దామన్న కన్నవారూ...బీటెక్ విద్యార్థి ఉదంతంతో ఒక్కసారి ఆలోచించండి. వెంకటకృష్ణ విషయంలో డబ్బుకు లోటు లేకపోయినా.. కన్నవారికి దూరంగా ఉంటూ చదువుతున్న విద్యార్థి పడుతున్న బాధలను కేవలం ఫోన్ లో తెలుసుకుని అయ్యో పాపం అనే కన్నా ఏం చేయగలరు. కొడుకు అభీష్టం మేరకు తండ్రి చదివిస్తున్నా... కన్నవారి ఆశయాలను నిలబెట్ట లేకపోతున్నానంటూ కళాశాలలో జరుగుతున్న వేధింపులు, అదీ హాస్టల్ లో సీనియర్ విద్యార్థులు పెడుతున్న ఇబ్బందులకు ఆత్మహత్య చేసుకున్న తర్వాత గాని కన్నవారికి తెలియ లేదంటే.. ఎవ్వరిది లోపం. కొడుకు ఇష్టమేరకు చదివిస్తున్న కన్నవారిదా...? లేక కన్నవారి ఆశయాలను నిలబెట్టలేక కళాశాలలో జరుగుతున్న వేధింపులను ధీటుగా ఎదుర్కొన లేని విద్యార్థిదా..? అదీ కాక పీజీ చదువుతున్న విద్యార్థికి ఏది పామో ఏది తాడో తెలయకుండా తెలియని కన్నవారి పెంపకమా..?కాని భావి తరాలకు ఓ అభినవ ఇంజనీరింగ్ విద్యార్థి యుక్త వయస్సులోనే అనంతలోకాలకు స్వయంగా తీసుకున్న నిర్ణయంతో వెళ్లి పోవడం తొందర పాటు చర్యే. తొమ్మిది నెలల మోసీ,భూమ్మీదకు తెచ్చిన బిడ్డ ఎదిగేవరకు నడిపించేది అమ్మే. ఆ తర్వాత తండ్రి తన మార్గ దర్శనంలో పయనింపచేసి ఉజ్వల బాటకు పునాది వేస్తాడు. మేజర్ అయిన ఆ బిడ్డే ఆ బాటలో పయనించి ఏది మంచో ఏది చెడో తెలుసుకుని ఉన్నత శిఖరాలను చేరుకుని కన్నవారి ఆశయాలను నిలబెట్టాలి. కాని తొందరపాటు నిర్ణయాలతో ఓ రిషితీశ్వరి, ఓ వెంకటకృష్ణ లాంటి విద్యా కుసుమాలు తమ ప్రాణాలను తీసుకుని అటు విద్యార్థిలోకాన్ని ఇటు కన్నవారిని శోక సంద్రంలో నెట్టి వేయడం నేటి యువతకు ఎంత మాత్రం మంచి కాదన్న విషయాన్ని గుర్తరెగాల్సి ఉంది.

## రాజధాని అమరావతిలో 27 పోలీస్‌స్టేషన్లతో కమిషనరేట్

**రావా ప్రతినిధి, అమరావతి :** దాదాపు 33 వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో నిర్మిస్తున్న ఏపీ క్యాపిటల్‌లో ఏర్పాటు కానున్న పోలీస్ కమిషనరేట్ ప్రతిపాదనలపైనే ప్రభుత్వం దృష్టి పెడుతోంది. ఇప్పటికే డీజీపీ రాముడు, విజయవాడ నగర కమిషనర్ గౌతంసింగ్‌లు సంబంధిత రేంజ్ ఐజీ, డీఐజీలతో సమావేశం కూడా అయ్యారు. ఇక పోలీస్ శాఖ నుంచి కొత్తగా ఏర్పాటు కాబోయే కమిషనరేట్ పరిధిలో ఉండాల్సిన పోలీస్‌స్టేషన్ల నిర్మాణాలపైనే ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. రాజధానిని నిర్మిస్తున్న సీఆర్‌డీఏ పరిధిలో ఇప్పటికే గుంటూరుజిల్లా తుళ్లూరు కేంద్రంగా తొమ్మిది జోన్లు ఏర్పాటు కాబోతున్నాయి. ఆర్థిక, వ్యాపార, పోలీసు, పరిశ్రమ, ఇళ్ల, వాణిజ్య ఇలా.. తొమ్మిది ప్రాముఖ్యత కలిగిన శాఖలకు సంబంధించి శాశ్వత కార్యాలయ నిర్మాణాల ప్రతిపాదనలతో కూడిన జోన్లను నిర్మించేందుకు సీఆర్‌డీఏ సన్నాహాలు చేపడుతోంది. ఇప్పుడు నవ్యాధ్రరాజధానిలో ముందస్తుగానే తొమ్మిది జోన్లలోనే కొత్త పోలీస్ కమిషనరేట్ నిర్మించాలన్న సీఆర్‌డీఏ ప్రతిపాదనలకు ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది పోలీస్ శాఖ రాజధాని అమరావతిలో మొత్తం 27 పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలతో రాష్ట్ర డీజీపీ, విజయవాడ సీపీ ఇప్పటికే చర్చించారు కూడా. ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో ఈ విధంగానే పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు అయి ఉండడం, పెరిగిన జనాభా ప్రాతిపదికతోనే పోలీస్ స్టేషన్లు కూడా అధిక సంఖ్యలో నిర్మాణం కానుండడంతో రెండు కమిషనరేట్లుగా తీర్చిదిద్దారు. ఆ విధంగానే ఏపీలో భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 27 పోలీస్‌స్టేషన్లతో కొత్త కమిషనరేట్ నిర్మించాలని కసరత్తు చేస్తోంది పోలీస్ శాఖ. ఇప్పటికే క్యాపిటల్ రీజనల్ డెవలెప్‌మెంట్ అథారిటీ ఇందుకు చెందిన సూచనలను పోలీస్‌శాఖ ముందు ఉంచింది కూడా. రెండు రోజుల క్రితమే ఏపీ రాష్ట్ర డీజీపీ రాముడు, విజయవాడ నగర సీపీ గౌతం ఇద్దరూ సుదీర్ఘంగానే చర్చలు జరిపారు. ఇక మినిస్ట్రీరియల్ స్టాఫ్‌తో 27 పోలీస్‌స్టేషన్ల ప్రతిపాదనలతో రాజధాని పోలీస్ కమిషనరేట్ రూపుదిద్దుకోవడమే తదుపరి ఆలస్యం.

## కోల్ ఇండియా వాటా ఉపసంహరణకు ప్రభుత్వం నిర్ణయం

### మరో 10 శాతం వాటా విక్రయం

ఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియాలో 10 శాతం వాటాను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా రూ. 20,000 కోట్ల నిధులు సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయాన్ని బుధవారం కేంద్ర బగ్గు, విద్యుత్ శాఖల మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. పది శాతం వాటా విక్రయిస్తే ప్రభుత్వానికి రూ.21, 137.71 కోట్లు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ సంస్థలో ప్రభుత్వానికి 79.65 శాతం వాటా ఉంది.

## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

# ఆంధ్రాకు వ్యవసాయ పరిశోధనా సంస్థలు

- కాకినాడలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్
- పశ్చిమ గోదావరిలో ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్
- పెనమలూరులో సిఫారీజినల్ కేంద్రం
- కేంద్రమంత్రి రాధామోహన్ వరాలు

**రావాప్రతినిధి, రాజధాని :** ఏపీ ప్రభుత్వానికి వ్యవసాయరంగంలో కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని దానిలో భాగంగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో కీలకమైన పరిశోధనా సంస్థలను రాష్ట్రానికి మంజూరు చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి రాధా మోహన్‌సింగ్ ప్రకటించారు. గుంటూరు జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గన్న అనంతరం ఆయన విజయవాడ సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకొని వివిధ అంశాలపై చంద్రబాబుతో గంటకు పైగా చర్చించారు. వ్యవసాయరంగాన్ని లాభసాటిగా చేసేందుకు, కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు కేంద్రమంత్రికి వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణ, రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన రాధామోహన్‌కు చెప్పారు. మైక్రోఇరిగేషన్ కలను నెరవేరుస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. అధునాతన వ్యవసాయంలో మధ్యప్రదేశ్ ముందుం దని, రానున్న సంవత్సరాల్లో ఆ రాష్ట్రాన్ని అధిగమించాలన్నదే తన ధ్యేయమని సీఎం కేంద్ర మంత్రికి వివరించగా , అందుకు సహకరిస్తామని కేంద్ర మంత్రి భరోసా నిచ్చారు. సాయిల్ హెల్త్ కార్డులను సక్రమంగా వినియోగించుకోవడంలో ఏపీ నెంబర్ వన్‌గా రాష్ట్రంగా నిల్చిందని, సముద్ర ఉత్పత్తుల్లో ముందుందని ఆయన కొనియాడారు. రొయ్యల ఎగుమతుల్లో 46 శాతంతో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. రోహు(కలకత్త గండె)కట్లా (బచ్చ)ఫంగస్ రకాలకు సంబంధించిన చేపల సంతతి వృద్ధికోసం నేషనల్ బ్రీడ్ బ్యాంకును వెంటనే మంజూరు చేస్తున్నట్లు కేంద్రమంత్రి ప్రకటించారు. ఏపీలో ఉన్న 50 సీడ్ ఫామ్స్‌లో ఎక్కడో ఒక చోట ఈ బ్యాంకును ఏర్పాటు చేస్తామని అధికారులు ఆయనకు వివరించారు. దీనికి సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసేందుకు ఒక సైంటిఫిక్ బృందాన్ని రాష్ట్రానికి పంపుతామన్నారు. అలాగే ఎల్-వన్నమాయ్ అనే రొయ్య వెరైటీకి సంబంధించిన బ్రీడర్ మల్టిఫికేషన్ సెంటర్‌ను కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ వల్ల రొయ్య సీడ్ అధికంగా వస్తుందని, రైతు మరిన్ని లాభాలను ఆర్జించడానికి దోహద పడుతుందన్నారు. కాకినాడ బలభద్రపురంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఇక్కడ ఒక యూనిట్‌గా ఉన్న సంస్థను రీజనల్ సెంటర్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. వీటితోపాటు సెంటర్ ఫర్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ రీజనల్ సెంటర్ ఏర్పాటుకు కూడా కేంద్ర మంత్రి అంగీకరించారు. ప్రస్తుతం ఇలాంటి సెంటర్ చెన్నయ్ కేంద్రంగా పనిచేస్తుంది. ఏపీలో సుదీర్ఘ కోస్తాతీరం ఉన్నందున ఇక్కడ ఏర్పాటు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని చంద్రబాబు చేసిన విజ్ఞప్తికి కేంద్రమంత్రి అంగీకారం తెలిపారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వాకల్చర్ (సీఐఎఫ్ఏ) ఏర్పాటుకు కృష్ణాలో సిఫా రీజనల్ సెంటర్ , శ్రీకాకుళంలో సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇన్సిట్యూట్ సబ్‌సెంటర్ , పశ్చిమ గోదావరిలో ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ ఏర్పాటుకు ఆయన అంగీకారం తెలిపారు. పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకాన్ని అమలు చేసేప విషయంలో రాష్ట్రానికి ఇవ్వాలని చంద్రబాబు కోరారు. ఈ పథకంలో మూడేళ్లకు ఎకరాకు రూ30 వేల చొప్పున కేంద్రం సహాయం చేస్తుంది. మైక్రో ఇరిగేషన్ కు నేషనల్ మిషన్ తీసుకొని అమలు చేయాలని చంద్రబాబు కోరగా పీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తెలిపారు. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్‌లో కేంద్రం రెండోవిడత కేటాయింపులు త్వరలో చేస్తామని, సంక్షోభంలోఉన్న ఆయిల్ ఫాం రైతులను కేంద్రం ఆదుకోవాలని,మార్కెట్ ధరల కనుగుణంగా కేంద్రం ధర ప్రకటిస్తే రాష్ట్ర ప్రభుత్వం తరుపున 50 శాతం అందించేందుకు సిద్ధంగా వున్నామని చంద్రబాబు తెలిపారు.

ఇందుకు స్పందించిన కేంద్రమంత్రి వారంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మరో కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు, రాష్ట్ర మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ప్రభుత్వ సలహాదారు డా. పరకాల ప్రభాకర్, వ్యవసాయశాఖ, పశుసంవర్థక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ విజయకుమార్ , మన్మోహన్‌సింగ్, హార్టీకల్చర్ కమిషనర్ చిరంజీవి తదితరులు పాల్గన్నారు.



శంకు స్థాపన చేస్తున్న కేంద్ర మంత్రి రాధా మోహన్ సింగ్

## భారీ పరిశ్రమలకు 99 ఏళ్ళ లీజు?!

**రావా ప్రతినిధి: రాయపూడి :** రాష్ట్రానికి భారీ ప్రరిశ్రమలను ఆకర్షించ డంలో భాగంగా 99 సంవత్సరాల లీజు అంశాన్ని పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది. మౌలిక సదుపాయాలపై కూడా ఇదే విధానాన్ని అమలు చేసేందుకు కూడా నిర్ణయం తీసుకుంది. ఈ విధానం వల్ల భారీగా పరిశ్రమలు తరలివస్తాయని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, అదెంత వరకు ఆచరణ సాధ్యమవుతుందోనని కొందరు అధికారులే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్‌మెంట్ ఎనేబ్లింగ్ యాక్ట్‌లో భాగంగా 33 సంవత్సరాల లీజును ఇస్తున్నారు. తరువాత అవసరమయితే 11 సంవత్సరాల చొప్పున రెండు సార్లు పొడిగింపు ఇచ్చే విధానం ఉంది. ఇప్పుడు దీన్ని ఏకంగా 99 సంవత్సరాల లీజుగా మార్పు చేయాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది. 33 సంవత్సరాల గడువు వల్ల కేవలం కొన్ని ఓడరేవుల నిర్మాణానికి మాత్రమే కొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఇక రానున్న కాలంలో ఓడరేవులు, విమానాశ్రయాలే కాకుండా, ఇతర సంస్థలను కూడా నిర్మించేందుకు పెట్టుబడిదారులను ఆహ్వానించాలని యోచిస్తున్న ప్రభుత్వం 99 సంవత్సరాల లీజు విధానాన్ని అమలులోకి తేవాలని నిర్ణ యించింది 99 సంవత్సరాల పాటు భూమిని లీజుకు ఇస్తూ లాభాల్లో కొంత వాటా కూడా కోరాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఇటువంటి అంశాల్లో త్వరలో పూర్తి స్థాయి మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. 99 సంవత్సరాల లీజు విధానం వల్ల ఎటు వంటి ప్రయోజనాలు కలుగుతాయనేది అర్థం కావడం లేదని అధికారు లంటున్నారు. ప్రస్తుతం 33 సంవత్సరాల లీజుపై ఒప్పందాలు కుదు ర్చుకున్న సంస్థలకే పూర్తి స్థాయిలో భూమిని అప్పజెప్ప లేదు. మచిలీ పట్నం, కృష్ణపట్నం వంటి ఓడరేవుల నిర్మాణానికి జరిగిన ఒప్పందాల్లో ఇంకా సగం భూమిని సేకరించాల్సి ఉందని అధికారులు అంగీకరిస్తున్నారు.

## సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు ముగిసిన ప్రవేశ పరీక్ష

### 74 మంది హాజరు

**రావా ప్రతినిధి, విజయవాడ :** సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు షాహీన్ గ్రూప్ ఆఫ్ సివిల్ సర్వీస్ అకాడమీ ఆదివారం విజయవాడలో ప్రవేశ పరీక్ష నిర్వహించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 74 మంది మయినార్టీ విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. విజయవాడకు చెందిన అమరావతి ముస్లిం ఎంపవర్‌మెంట్, ఎడ్యుకేట్ సొసైటి విజయవాడ కేంద్రంగా పరీక్షలు నిర్వహించారు. లబ్బీపేటలోని దర్సగాహే ఇస్లామీ హై స్కూల్ పరీక్షా కేంద్రంలో ఉదయం 10.30 గంటల నుంచి 3.30 గంటల వరకు పరీక్షలు కొనసాగాయి. సివిల్ సర్వీస్ భోధనా నిపుణులు, గ్రూప్ వన్ అధికారి యం.వి.ప్రసాద్ పరీక్షలను పర్యవేక్షించారు. బెంగుళూరు షాహీన్ అకాడమీ అధికారికంగా పంపిన ప్రశ్నాపత్రాలను పారదర్శక విధానంలో విద్యార్థుల సమక్షంలో తెరిచి పరీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు చరిత్రకారులు, రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్, ఎక్సైజ్ కమిషనర్ ఎస్.ఖాన్ తదితరులు సహకరించారు. అమీన్ బాధ్యులు, సంస్థ ఉపాధ్యక్షులు అబ్దుల్ బషీర్, అబ్దుల్ మతీన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజ్ భాష, పరీక్షల కో-ఆర్డినేటర్ షఫీ అహ్మద్ తరితరులు పాల్గన్నారు.

## నాడు ఉప్పు సత్యాగ్రహం
# నేడు మట్టి సత్యాగ్రహం

### ప్రజల్లోకి వెళ్తున్న కాంగ్రెస్



**రావా ప్రత్యేక ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ అన్న అంశాలను ఎలాగైన తీసుకువస్తామన్న కృతనిశ్చయంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆందోళనలు పదునెక్కుతు న్నాయి. రాష్ట్ర పునర్ విభజన పుణ్యమా అని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. దీంతో తిరిగి పార్టీకి పునరుత్తేజం తీసుకువచ్చేందుకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు. అయితే మొన్నటికి మొన్ననే కాంగ్రెస్ పార్టీకి చెందని ఎంతో మంది సీనియర్ నేతలు పార్టీని వీడి బీజేపీలోకి, వైఎస్సార్‌సీపీలోకి చేరడంతో అప్పుడే రఘువీరారెడ్డి కూడా జంప్ అవుతారన్న ఊహాగానాలు తెరపైకి వచ్చాయి కూడా. కాని గతంలో వై.ఎస్ పుణ్యమా అని పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైభవోపేతంగా ప్రభుత్వ పాలన పగ్గాలు చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్ర పునర్ విభజన పుణ్యమా అది తీపి గుర్తుగానే మిగిలిపోయింది. కాని ఆ రాష్ట్రంలో పార్టీ సీనియర్ నేతలైన కేవీపీ, సుబ్బరామిరెడ్డి వంటి నేతలు హస్తం గుర్తు పట్టుకునే ఉండడంతో వారి నేతృత్వంలోనే పార్టీని మళ్లీ బతికించాలని పార్టీ అధినేత్రి కంకణం కట్టుకున్నారు కూడా. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర పునర్విభజన బిల్లులో ప్రస్తావించిన ప్రత్యేక హోదా అంశాన్ని కాంగ్రెస్ పార్టీ తన డిమాండ్‌గా తీసుకోవడం విశేషం. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు మహాత్మా గాంధీ ఏ విధంగా అయితే ఉప్పు సత్యాగ్రహాన్ని తలపెట్టారో ఆ విధంగానే ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ పార్టీ గాంధీ ఫోటో పెట్టి మట్టి సత్యాగ్రహం పేరుతో ఆందోళన తలపెట్టడం ఓ రకంగా ఆ పార్టీకి గుర్తింపు తెచ్చే అంశంగా చెప్పాలి. రాష్ట్రంలో 17 నెలలుగా కనుమరుగైన కాంగ్రెస్ పార్టీ మళ్లీ జీవం పోసేందుకు ప్రత్యేక హోదా పేరుతో మట్టి సత్యాగ్రహం పుణ్యమా ప్రజల్లోకి వెళుతోంది. ముఖ్యంగా ఏపీ కాంగ్రెస్ నేతలైన రఘువీరారెడ్డి, కేవీపీ, సభ్యుడు చిరంజీవి, కొండ్రు మురళీలాంటి వ్యక్తులతో మట్టి సత్యాగ్రహం పేరుతో కాంగ్రెస్ ముందుకు కదులుతోంది. ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తగ్గించడమే పార్టీ చేపట్టిన మట్టి సత్యాగ్రహమే లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఇప్పట్లో ఇచ్చేలా కనిపించడం లేదని చెప్పాలి. రాష్ట్రంలో కనీసం ప్రతిపక్ష స్థానంలోనైనా కూర్చోలేని కాంగ్రెస్ పార్టీకి ఈ మట్టిసత్యాగ్రహం లాంటి కార్యక్రమాలతోనైనా రాష్ట్రంలో అంతో కొంతో పార్టీ ఉందని చెప్పుకోవచ్చు.

# నవ్యాంధ్రకు అమరావతి సర్క్యులర్ రైలు

**రావా ప్రతినిధి :** నవ్యాంధ్ర రాజధాని నగరం అమరావతికి మెట్రో రైలు వచ్చే వరకూ ప్రత్యామ్నాయంగా సర్క్యులర్ రైలును నడపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. గుంటూరు - అమరావతి - విజయవాడ మధ్య వీటిని నడపాలని యోచిస్తోంది. ఈ మేరకు కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు కేంద్ర రైల్వే బోర్డుకు ప్రతిపాదించారు. ఇందుకు బోర్డు సూత్ర ప్రాయంగా ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలన్నీ వచ్చే ఏడాది జూన్ లోపు రాజధానికి తరలి రానున్నాయి. విజయవాడ - గుంటూరు - మంగళగిరి పరిసర ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు కానున్నాయి. దాదాపు లక్ష మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు రాజధానికి ప్రాంతానికి తరలి వస్తే వారికి రవాణా సౌకర్యాలకు ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది. రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం అయితే ఇక్కడ పని చేయడానికి వచ్చే అధికారులు కూలీల తో రవాణా వ్యవస్థలపై మరింత భారం పడుతుంది. రాజ ధానిలో జన సాంద్రత పెరిగే వరకూ మెట్రో రైలును నడప డం సాధ్యం కాదు. అది మరో నాలుగైదేళ్ల వరకూ సాకారం అయ్యే అవకాశాలూ లేవు. ఈ నేపథ్యంలోనే విజయవాడ - గుంటూరు - అమరావతి మధ్య సర్క్యులర్ రైళ్లను నడపాలని కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు ప్రతిపాదించారు. రైల్వే బోర్డుకు ప్రతిపాదించారు.

త్వరలో జరగనున్న రైల్వే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు నిర్ణయం తీసుకుంటే రాబోయే రైల్వే బడ్జెట్ లో దీనిని పెట్టే అవకాశం ఉందని సమాచారం. బడ్జెట్ లో కనక దీనికి నిధులు కేటాయిస్తే యుద్ధ ప్రాతిపదికన దీనిని పూర్తి చేయాలని కూడా భావిస్తున్నారు.

# అయ్యబాబోయ్ ..స్వచ్ఛభారతా ...?




### 14.5 శాతం సర్వీస్ టాక్స్ వసూలు

**రావా ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ 'స్వఛ్ భారత్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు జనం చాలా బావుందని అనుకున్నారు. మన దేశాన్ని మనం శుభ్రంగా వుంచుకోవాలనే కాన్సెప్ట్ మంచిదే కదా. ప్రధాని పిలుపుకు స్పందించి చాలామంది జనం, రాజకీయ నాయకులు చీపురు పట్టుకుని రోడ్డు మీదకు వచ్చి దుమ్ము రేపారు. ప్రధాని ఇచ్చిన పిలుపుతో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయి. దేశంలోని చాలా ఊళ్ళు, పట్టణాలు, నగరాల ముందు 'స్వఛ్' అనే పేరు తగిలించేసి రోడ్లు ఊడ్వటం, ఫొటోలకు పోజులు ఇవ్వడం రెగ్యులర్‌గా జరుగుతున్నాయి. ఇంతవరకూ బాగానే వుంది. ఇప్పుడు ఈ స్వఛ్ భారత్ కార్యక్రమం జనం జేబులకు భారంగా మారింది... అదే జనాలందరూ బాబోయ్ అనేలా చేస్తోంది. టాక్సులతో లాక్కుంటోందన్న అభిప్రాయాలు వున్నాయి. అన్ని టాక్సులకు తోడు ఇప్పుడు 14 శాతం సర్వీస్ టాక్స్‌ని కూడా వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఆ సర్వీస్ టాక్స్‌కి 'స్వఛ్ భారత్ సెస్' పేరిటో మరో .5 శాతం కలిపి మొత్తం 14.5 శాతం సర్వీస్ టాక్స్ వసూలు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించడం దేశం మొత్తం ఒక్కసారిగా కెవ్వుమనేలా చేసింది. స్వఛభారత్ అంటే శ్రమదానమే అనుకున్నాం గానీ, ఇలా సంపాదనను కూడా దానం చేయాల్సి వస్తుందని ఊహించలేదని జనం అనుకుంటున్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజల్ని కూడా భాగస్వాములను చేస్తామని ప్రభుత్వం అంటూవుంటే ఇంకేంటో అనుకున్నాం... ఇలా జేబులోంచి డబ్బు లాగేసి ఆర్థికంగా కూడా భాగస్వాములను చేస్తారని ఊహించలేదని జనం అనుకుంటున్నారు. స్వఛ్ భారత్ అంటే వీధులను క్లీన్ చేయడం అనుకున్నాం గానీ, తమ జేబులను కూడా క్లీన్ చేయడం అనుకోలేదని అంటున్నారు.

## రాజధాని వృద్ధులకు అందని రేషన్



**రావా ప్రతినిధి, రాయపూడి :** రాజధాని ప్రాంతంలోని వృద్ధులకు కొన్ని నెలలుగా రేషన్ అందడం లేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులకు లోన వుతున్నారు. అన్నపూర్ణ, ఏఎవై కార్డుల లబ్ది దారులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బయోమెట్రిక్ యంత్రాలలో వేలి ముద్రలు పడక అవస్థలు పడుతున్నారు. ఇలా ఇబ్బంది పడుతున్న వందలాది మందిని అధికారులు గుర్తించారు. రాజధాని ప్రాంతంలోని గ్రామాలలో మొత్తం1,75,000కు పైగా రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 30 శాతానికి పైగా అన్నపూర్ణ, ఏఎవై రేషన్ కార్డుల ఉన్నాయి. వీరికి ప్రభుత్వం ఇంతకాలంగా బియ్యం మాత్రమే ఇస్తూ వచ్చింది. వృద్ధాప్య పింఛన్లను ఇవ్వలేదు. కాగా రాజధాని ప్రాంత గ్రామాలలో నివసిస్తున్న 60 ఏళ్ళు పైబడిన వారికి అన్నపూర్ణ, అంత్యోదయ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ కార్డులు తీసుకున్న వృద్ధులలో అత్యధికులు కంటి చూపు మందగించిన వారే. దీంతో ప్రభుత్వం నూనతంగా ప్రవేశపెట్టిన బయో మెట్రిక్ విధానం వలన రేషన్ తీసుకునే సమయంలో రెటీనా స్కాని ంగ్ కాకపోవడం, వేలి ముద్రలు సరిగా పడక పోవడంతో ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. కొన్ని నెలలుగా రేషన్‌ను సక్రమంగా పొందలేక పోతున్నారు. దీంతో బయో మెట్రిక్ విధానంనుంచి తమకు సడలింపు ఇవ్వాలని, గత కొంత కాలంగా లబ్ది దారులు కోరుతున్నారు. కాగా దీనిపై తుళ్ళూరు తహసీల్దార్ సుధీర్‌బాబు స్పందిస్తూ వారికి తగిన న్యాయం చేస్తా మని, రేషన్ సరుకులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# రైతులకు సంతృప్తిగా రాజధాని నిర్మాణం

**కె. నారాయణ**




**రావా ప్రతినిధి, తాడికొండ :** రాజధాని ప్రాంత రైతులను, రైతు కూలీలను అందరిని సంతృప్తి పరిచిరా జధాని నిర్మాణం చేయాలని సీపీఐ జాతీయ సమితి నాయకుడు కె. నారాయణ అన్నారు. ఆయన గురువారం రాజధాని ప్రాంతంలోని సీఆర్‌డీఏ కార్యాలయంతో పాటు శంకు స్థాపన ప్రదేశా న్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తుళ్ళూరులోని సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద మీడియా తో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో ఎసైన్డ్ భూములకు, జరీబు భూములకు వ్యత్యాసం చూపండ తగదని అన్నారు. ఎసైన్డ్ భూములకు బదులు రైతులకు ఇచ్చిన భూమి వారికే చెందుతుందని అన్నారు.

# అమరావతికి వెలుగులు

**రావా ప్రతినిధి :** నవ్యాంధ్ర రాజధాని కాంతులు వెదజల్లబోతోంది. దీనిలో 6 సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నారు. పక్కా ప్రణాళిక మేరకు భవిశ్వత్తును దృష్టిలో ఉంచుకొని, నాణ్యమైన విద్యుత్‌కు శ్రీకారం చుడుతున్నారు. దీనిలో భాగంగా ప్రతి 5 వేల బెడ్‌రూంలకు ఒక సబ్ స్టేషన్, ప్రతి మూడువేల ట్రిపుల్ బెడ్‌రూంలకు ఒక సబ్ స్టేషన్ నిర్మించనున్నారు. ఈ మేరకు అమరావతిలో 64 సబ్ స్టేషన్లు నిర్మించాలని ఒక్కో దానిని పది సెంట్లలో నిర్మించాలని కూడా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటితోపాటు 400 కేవీ సబ్ స్టేషన్ ఒకటి 220 కేవీ సబ్ స్టేషన్లు రెండు 120 కేవీ సబ్ స్టేషన్లు ఏడింటిని కూడా ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో ప్రతిపాదించింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఇంటి వద్ద సబ్ స్టేషన్ పూర్తయింది. ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అంతేనా.. విద్యుత్తు విషయంలో చాలా చోట్ల చోటు చేసుకునే లోపాలు - పొరపాట్లను అమరావతిలో పునరావ అతం కాకూడదని కూడా నవ్యాంధ్ర సర్కారు భావిస్తోంది. అమరావతి పరిధిలో ముఖ్య ప్రాంతాల్లో ఎక్కడా హెచ్ టీ లైన్లను వేయకూడదని విద్యుత్తు భారీ టవర్లను నిర్మించకూడదని నిర్ణయించారు. హెచ్ టీ లైన్లను కేపిటల్ బయటి నుంచే తీసుకురానున్నారు.

# త్వరలో మనమే పండించుకుదాం...

## ఆఫ్రికన్ కందిపప్పు దిగుమతి రాష్ట్రాధికారులు

**రావాప్రతినిధి, రాజధాని :** దేశంలో వర్షాభావ పరిస్థితుల వల్ల పంటల దిగుబడి ఆశించనంతగా లేకపోవడంతో కందిపంటను రైతులు పండించలేక పోయారు. మహారాష్ట్ర, కర్నాటకలో అధికంగా తెలుగు రాష్ట్రాల్లో స్వల్పంగా ఈ పంటను పండిస్తారు. అయితే రాష్ట్రంలో స్వల్పంగా ఈ పంటను వినియోగిస్తారు. రాష్ట్రంలో వినియోగించే పంటలో కేవలం 10 శాతం మాత్రమే పండుతుండగా, మిగిలిన దానిని పొరుగు రాష్ట్రాలు లేదంటే విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. గత ఆరునెలలుగా ఆఫ్రికన్ కందులను దిగుమతి చేసుకొని మిల్లుల్లో పప్పుగా చేసి వినియోగదారులకు అందిస్తున్నారు. ఈ ఏడాది 5 వేల మెట్రిక్ టన్నుల కందులను ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకొని మనరాష్ట్రానికి 1980 మెట్రిక్ టన్నులు అందచేశారు. అయితే ఈ కేటాయింపు రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం సరిపోదు. రాష్ట్రంలో 5 వేల మెట్రిక్ టన్నుల కందిపప్పు ఏ మేరకు వినియోగ మవుతుం దో అర్థమవుతుంది. ప్రస్తుతం పౌరసరఫ రాలశాఖ వద్ద సుమారు 6 వేల టన్నుల కందిపప్పు నిల్వలున్నాయి. తాజాగా కేంద్రం అందచేసిన 1980 మెట్రిక్ టన్నుల కందులను మిల్లులో పప్పుగా మార్చి డిసెంబర్ నెలలో రేషన్ కార్డుల ద్వారా విక్రయించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలుపుతున్నారు. పంటను ఎక్కువ పండించే రాష్ట్రాల్లో వినియోగం తక్కువగా, తక్కువ పండించే ఆంధ్రలో వినియోగం ఎక్కువగా ఉండటం గమనార్హం. పెద్దమొత్తంలో ఆఫ్రికన్ కందులను దిగుమతి చేసుకున్న మిల్లర్లు, వ్యాపారులు వాటిని రహస్య ప్రదేశాల్లో నిల్వ చేసి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం సరైనచర్యలు చేపట్టక పోవడంతో ఎక్కువ లాభాలు మూటకట్టుకుంటున్నారు. అయితే వ్యాపారుల వాదన దీనికి వ్యతిరేకంగా ఉంది. ప్రభుత్వ అభ్యర్థన మేరకు నష్టానికి కందిపప్పును మార్కెట్లో విక్రయిస్తున్నామని వారు తెలుపు తున్నారు. కిలో కందిపప్పు తయారీకి రూ.140 వరకు ఖర్చు అవుతుందని, టోకు చిల్లర వ్యాపారులు వద్దకు వచ్చేసరికి రూ 148 అవుతుందని, అయినా తాము కేవలం రూ. 123లకే విక్రయిస్తున్నామని వ్యాపారులు తెలిపారు. అయితే అధికారులకు చూపే పప్పుకి, మార్కెట్‌లో విక్రయించే పప్పుకీ చాలా తేడా ఉంటుందిని, ఇదే విషయాన్ని సాక్షాత్తూ పౌరసరఫరాల మంత్రి సునీత స్పష్టం చేశారు. ఆమె రూ.143 లకు కందిపప్పు విక్రయాన్ని ప్రారంభించిన కొద్దిసేపటికే తన వాళ్లని పంపితే నాసిరకం పప్పును కలిపి విక్రయించారని ఆమె గుర్తించారు.

**పంటసాగుకు కృషి :** కందిపంట విస్తీర్ణాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధమైంది. వ్యవసాయ శాఖతోపాటు మార్కెటింగ్ శాఖలు సంయుక్తంగా ఈ విషయమై కార్యాచరణ రూపొందించినట్లు సమాచారం. ప్రస్తుతం మన రాష్ట్రంలో కందులు 50 వేల నుంచి 60 వేల టన్నుల వరకు ఉత్పత్తి అవుతున్నాయి. అయితే 2.3 లక్షల కందిపప్పు వినియోగిస్తున్నామని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతు న్నారు. పంట దిగుబడి తక్కువగానూ, వినియో గం ఎక్కువగానూ ఉండటంతో ఈ పంట విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఖరీఫ్ సీజన్‌లో పూర్తి వర్షాధారంగా మహారాష్ట్ర, కర్నాటకలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో ఈ పంటను పండిస్తారు. అయితే గత కొన్నేళ్లుగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండటంతో ఐదేళ్ల విరామం తరువాత మళ్లీ విదేశాలనుంచి కేంద్రం కందులను దిగుమతి చేసుకునే పరిస్థితి నెలకొంది.

రాష్ట్రానికి కేంద్రం తక్కువ మొత్తంలో కెటాయింపులు జరపటంతో మనమే పండించు కోవడం ఉత్తమం అని భావించిన ప్రభుత్వం అందుకు తగిన ఏర్పాట్లనుచేపట్టింది. విస్తీర్ణాన్ని పెంచడంతోపాటు రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందచేయటం ద్వారా కందిపం టను పండించేందుకు కార్యాచరణను రూపొంది స్తున్నారు. రానున్న ఖరీఫ్ లేదంటే రబీనాటికి దీనిని అమలులో తీసుకు వచ్చి కందిపప్పును మన రాష్ట్రంలోనే పండించుకోవాలని అధికారు లు బావిస్తున్నారు. రాష్ట్రంలో మరిన్ని పప్పుల మిల్లులను రాష్ట్రంలో ఏర్పాటు చేయించేందుకు వ్యాపారులతో సమావేశాన్ని కూడా నిర్వహించాలని నిర్ణయించారు.

ఆమె

తల్లీబిడ్డల సంక్షేమం కోసం

# అంగన్‌వాడీలను కాపాడండి

ఆరేళ్లలోపు బాలల ఆహారం, ఆరోగ్యం, విద్యహక్కును, గర్భస్థమహిళల ఆహార . ఆరోగ్య సంరక్షన హక్కును స్థిరపరిచే ఏకైక సమగ్ర పథకం అంగన్‌వాడీ. అంగన్‌వాడీలను రూపొందించిన సమగ్ర శిశు అభివృద్ధి సేవా (ఐసీడీఎస్) సంస్థకు ఈ ఏడాదితో 40 ఏళ్లు నిండుతాయి. శిశువుల్లో పోషకాహార లోపాన్ని , ప్రసవ సమయాల్లో మరణాలపై పోరాడే ఐసీడీఎస్ పాత్రను వివిధ ప్రతిష్టాత్మక సంస్థలు ప్రస్తుతించాయి. ఎన్ఐపిపీసీసీడీ వంటి సంస్థలు జరిపిన అనేక అధ్యయనాలు వీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాయి. మన పిల్లల్లో దాదాపు సగంమంది పోషకాహార లోపంతో దాదాపు 80 శాతం తల్లులు రక్తహీనతతో బాధపడుతున్న పరిస్థితుల్లో ఐసీడీఎస్ పాత్రను సుప్రీంకోర్టు అభినందించింది. ఆరోళ్లలోపు బాలల అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే ఆహార హక్కు చట్టాన్ని అమలు లోకి తీసుకు రావాల్సిన పరిస్థితికి డిమాండును కల్పించింది. ఆ విధంగా ఐసీడీఎస్ ప్రస్తుతం 8 కోట్ల ఆరేళ్ల లోపు శిశువులను 1.9 కోట్ల గర్భిణీ, బాలింత స్త్రీలకు విస్తరించింది. అయితే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, మనదేశ భవిష్యత్ పౌరులైన ఈ పిల్లలకు, వారికి జన్మనిచ్చే తల్లులకు మౌలిక వసతులందించే భాద్యత నుంచి తప్పించుకోవాలనుకుంటుంది. వారు అండన్‌వాడీలను ప్రయివేటీకరించాలను కుంటున్నారు. ఒత్తిళ్లపై ఈ స్కీమును అధికారికంగా సార్వజనీకరించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు ప్రయివేటీకరించే ప్రయత్నం చేస్తోంది. ఈ ప్రాజెక్టులను ఎన్‌జీఓ (ప్రభుత్వేతర సంస్థలు)లకు, స్థానిక సంస్థలకు, ప్రయివేటు విద్యాసంస్థలకు అప్పగించి ప్రయివేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీసీపీ)తో అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్లు, ఎన్‌జిజీలు దత్తత తీసుకోవడం తదితర చర్యలతో ఐసీడీఎస్‌ను నాశనం చేయాలని చూస్తున్నారు. 2014-15కు ఐసీడీఎస్‌కు రూ.18,108 కోట్లు బడ్జెట్ కెటాయిస్తే ఎన్‌డీఏ ప్రభుత్వం 2015-16కు తీవ్రంగా కోతపెడుతూ కేవలం రూ.8245.77 కోట్లు కెటాయించింది. దీనికి సాకుగా రాష్ట్రాలకు మరింత ఎక్కువగా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పుకుంటోంది.

అయితే రాష్ట్రాలకు సంబంధించిన వివిధ డిమాండ్లు లెక్కలు పరిశీలిస్తే రాష్ట్రాలకు జరిగే నికర కేటాయింపులకు కేంద్ర ప్రాయోజిత పథకాలకు తీవ్రమైన నిధుల కోత కారణంగా ఈ కెటాయింపులు తగ్గిపోయాయి. అంగన్‌వడీల బలోపేతానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు గట్టిగా హామీ ఇచ్చినప్పటికీ ఇలా జరగటం శోచనీయం. ఐసీడీఎస్ 12 వ పంచవర్ష ప్రణాళిక కేటాయింపు రూ. 26,333 కోట్లు , దేశ భవిశ్యత్ అయిన బాలల కోసం తన సొంత అంచనావ్యయంలో కేవలం మూడవ వంతు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. తీవ్రమైన కోతలతో పెట్టడం స్కీంపై ప్రభావం చూపడం ఇప్పటికేప్రారంభం అయ్యింది. గత నాలుగు మాసాలుగా బీహార్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అనుబంధ



పోషకాహారం సరఫరా నిలిచి పోయింది.గత నాలుగు నెలలుగా కార్యకర్తలకు జీతాలు చెల్లించడానికి నిధులు లేవని బహిరంగంగానే చెబుతున్నాయి. ఎన్నికల వాగ్ధానాలలో వేతనాలు పెంచుతామని గద్దెనెక్కిన ప్రభుత్వం తన మాటను వెనక్కు తీసుకున్నాయి. దేశంలో పనిచేస్తున్న 27 లక్షల అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు ఎంతో ఆశగా ప్రభుత్వంవైపు చూస్తున్నారు. 2011 నుంచి అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలలో పెరుగుదల లేదు. పనిగంటలు మాత్రం పెరిగాయి. ఉద్యోగులకు అనేక అదనపు భాద్యతలు మోపబడ్డాయి. ఈ రోజున వారు 8 గంటలకు పైగా పనిచేస్తూ, ఎలాంటి సామాజిక భద్రత లేకుండా రిటైర్ అవుతున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సహాయకులను ఉద్యోగులుగా గుర్తించాలని వారికి కనీస వేతనాలు, పెన్షన్ తదితర సామాజిక భద్రతా ప్రయోజనాలను వర్తింప చేయాలని దేశ అత్యున్నత త్రైపాక్షిక వేదిక 45వ, భారత కార్మిక సదస్సు చేసిన తీర్మానాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దీనికి నిరసనా అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సెప్టెంబరుఉ 2న సార్వత్రిక సమ్మెలే పాల్గన్నారు. వీరి సమస్యలను పరిష్కరించే బదులు మహిళా, శిశుసంక్షేమ శాఖ బహుళజాతి కార్పొరేట్ సంస్థ అయిన వేదాంత అనుబంధ సంస్థ కెయిర్న్ ఇండియా లిమిటెడ్‌తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇది మన తల్లీబిడ్డల సంక్షేమాన్ని కార్పొరేట్లు, బడావ్యాపారుల వితరణకు వదిలివేసేందుకు నిస్సిగ్గుగా ప్రభుత్వం చేపట్టిన చర్య. కంపెనీ అంగన్‌వాడీకేంద్రాలను 'నంద్ ఘర్' గా మార్చనుంది. ఎంతో ప్రాచుర్యం పొందిన 'అంగన్ వాడీ' పేరు మార్పు ఎత్తుగడలను ఉద్యోగులు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు.

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలి....**

ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐసీడీఎస్‌ను ప్రయివేటీకరించడాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని, ఈ ఏడాదికి తక్షణమే 26,600 కోట్లకు తగ్గకుండా నిధులు కెటాయించాలని, అంగన్‌వాడీ ఉద్యోగాలు, సహాయకులును గ్రేడ్ 3, గ్రేడ్ 4 ఉద్యోగులుగా రెగ్యులైజ్ చేయాలని, స్కీం వర్కర్లకు 45వ, ఐఎల్‌సి సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కనీసవేతనం నెలకు 15 వేలుగా ప్రకటించి పెన్షన్, గ్రాట్యుటీ ఆరోగ్య తదితర ప్రయోజనాలను కల్పిస్తూ సామాజిక భద్రత ప్రయోజనాలు కల్పించాలని వారు కోరుతున్నారు. పోషకాహారం, ఆరోగ్యం, విద్య కొరకు మనదేశబాలల,మహిళల మౌలిక హక్కులను కాపాడేందుకు కార్పొరేట్ల జోక్యం నుంచి మన ఐసీడీఎస్‌ను కాపాడుకోవాలి. అంతే కాకుండ ఈ సంస్థద్వారా ప్రయోజనం పొందే వ్యవసాయకార్మికులు, రైతులు, మహిళలు తమ సంపూర్ణ మద్దతునందించాల్సిందిగా ఆంగన్‌వాడీలు కోరుతున్నారు.


**చేపట్టనున్న కార్యక్రమాలు...**

డిసెంబర్ జనవరిలో నెలలో రాష్ట్రస్థాయి ఉమ్మడి సదస్సులు 2016 ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు సందర్భంగా పార్లమెంట్ మహాయాత్రను అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపట్టనున్నారు.

ఆరోగ్యం

# రుమటాయిడ్ ఆర్థ్రైటిస్

డాక్టర్ దీపక్ వర్మ
బి.హెచ్.ఎమ్.ఎస్.



శరీరంలో ఏర్పడిన రోగ నిరోధక శక్తి వలన ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. దీన్ని ఆటో ఇమ్యూన్ డిజార్డర్ అని అంటారు. ఇది కీళ్ళకు వస్తుంది. సరైన వైద్యంచేయించని ఎడల కీళ్ళలో శాశ్వతమైన, బలహీనమైన మార్పులు కలుగుతాయి. ఇది రకరకాలుగా ఉంటుంది.

ఆస్టో ఆర్థ రైటిస్ :ఇది ఎక్కువగా వృద్ధులలో వచ్చే వ్యాధి. జాయింట్లు అరుగుదల వల్ల, సరైన వ్యాయామం, పోషణా లోపాల వల్ల వచ్చే జబ్బు.

**గౌటి ఆర్థరైటిస్** : ఇది మెటబాలిక్ డిజార్డర్. శరీరంలో ఉన్న యూరియా, యూరిక్ ఆసిడ్ క్రిష్టల్స్, కీళ్ళలో చేరడం వలన వాపులు, నొప్పులు కనిపిస్తాయి.

సొరియాటిక్ ఆర్థరైటిస్ : సొరియాసిస్ అనే చర్మ సమస్యను సప్రెస్ చేయడం వలన కీళ్ళలో వ్యాధి ఏర్పడుతుంది.

**ఆర్థరైటిస్‌కు గల ముఖ్య కారణాలు**

**1. మానసిక కారణాలు :** ఆర్థరైటిస్ అనగా కీళ్ళలో వాపులు రావడం. దీనికి కారణం కీళ్ళలో జరిగే ఉపద్రవం. మనిషిలో ఉండే మానసిక సమస్యలు దీనికి మూల కారణం. అందరికి మోకాలి, జాయింట్ల నొప్పులు రావాలని లేదు. వృద్ధులందరికి ఈ ఆర్థరైటిస్ సమస్య రావాలని లేదు. ఎవరైతే ఇది నా సమస్య, నా వాల్యూ, నా స్థాయి, నా గౌరవం అని ఎక్కువగా ప్రాముఖ్యతను ఇస్తారో, కోరుకుంటారో, వారిలో అది దెబ్బతిన్నప్పుడు కండరాలు, ఎముకలలో ఇలాంటి సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. పై లక్షణాలను రోగి మానసికంగా ఎక్కువగా కోరుకోవడం వలన మనిషి అభద్రతను భావంలోకి వెళ్ళి పోతాడు. దీని వలన కూడా ఆ సమస్య ఎక్కువగా వస్తుంది.

**2. శారీరక కారణాలు :** పెద్ద వయస్సులో ఎముకలు విరిగినట్లయితే అవి త్వరగా మానక పోవడం వల్ల కూడా ఆర్థరైటిస్ రావచ్చు. పారాథెరాయిడ్ గ్రంధిలో లోపాల వల్ల కాల్షియం లోపం వల్ల ఎముకలలో సమస్యలు రావచ్చు. విటమిన్ డి లోపం వలన కూడా ఈ సమస్య వస్తుంది. వైరల్, బాక్టిరియల్, ఫంగల్, ఇన్‌ఫెక్షన్‌లు తరుచూ రావడం వల్ల ఆర్థరైటిస్ సమస్య ఏర్పడుతుంది. మహిళల్లో మెనోపాజ్ వలన, హార్మోన్‌లు సమ పాళ్ళలో లేని కారణంగా కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**3. జీవన శైలిలో మార్పులు :** ఆల్కహాల్ సేవించడం, సిగరెట్ తాగడం, ఎక్కువ కాలరీలు ఉన్న ఆహారం తినడం వలన, ప్రకృతి సిద్ధంగా వారి పరిసరాలలో దొరికే ప్రధానమైన ఆహారాన్ని నిర్లక్ష్యం చేయడం వలన. వ్యాయామం లేక పోవడం వలన, మానసిక, శారీరక ఒత్తిడి కారణంగా ఈ వ్యాధి వస్తుంది.

**4. తరుచూ వాడే మందులు :** దీర్ఘకాలిక రోగాలకు సంవత్సరాలు తరబడి వాడే మందుల వల్ల, పరిమితికి మించి స్టెరాయిడ్ వాడటం వలన, ఆస్ప్రిన్‌ను అధికంగా వాడటం వలన, మాదక ద్రవ్యాలు వాడటం వలన ఆర్థరైటిస్ ఏర్పడుతుంది.

5.డాక్టర్ షాపింగ్: ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు డాక్టర్ సలహా లేకుండా వాడే ఎన్నో మందుల వల్ల అనేక రోగాలు రావచ్చు. ఒక రోగానికి అనేక మంది డాక్టర్లను కలిసి వారు ఇచ్చే వేరు వేరు మందులు వాడటం వలన కొత్త రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. దీనినే డాక్టర్ షాపింగ్ అంటారు. ఇది రోగులు గమనించాల్సిన విషయం.

***హోమియో వైద్యం :*** ఒక రోగికి వ్యాధి గ్రస్తుడు కావడానికి కారణం అతని మానసిక స్థితి. అతని మానసిక, శారీరక తత్వాన్ని బట్టి, ఆ మనిషితో జన్యుపరంగా ఏ వ్యవస్థ అయితే బలహీనంగా ఉంటుందో ఆ వ్యవస్థ రుగ్మతకు లోనవుతుంది. రోగి హోమియో వైద్యుడ్ని సంప్రదించినప్పుడు మానసిక పరిస్థితులను తెలియచేయాలి. తదనుగుణంగా తీసుకునే మందు వలన వ్యాధి నివారణకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

# టీఆర్ఎస్‌కు మావోయిస్టుల ఝలక్ దేనికి సంకేతం..?

**రావా ప్రత్యేక ప్రతినిధి :** అట్టడుగు వర్గాలకు సన్నబియ్యంతో పాటు రెండు గదులతో కూడిన ఇళ్లను నిర్మించి దేశంలో తొలి రాష్ట్ర ప్రభుత్వంగా అనతికాలంలోనే రికార్డు సృష్టించిన టీఆర్ఎస్ ప్రభుత్వానికి తీసుకుంటున్న చర్యలు మావోలకు గుదిబండగా మారుతున్నాయి.ఇలా హైదరాబాద్ లో డబుల్ బెడ్ రూమ్‌ల ఇళ్లను ప్రారంబించారో లేదో అలా రెండురోజుల్లో మావోలకు చెందిన వార్తలు తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లో నెట్టాయనే చెప్పాలి. ఇచ్చిన మాట ప్రకారం అది కొద్ది నెలలో మహానగరంలో ఐడీహెచ్ కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ల ఇళ్లను కట్టిన ఇచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదే. అంతే వేగంగా పది జిల్లాలతో కూడిన రాష్ట్రం మంతటా నిర్మిస్తామని ఇండ్ల ప్రారంభోత్సవం రోజునే సీఎం కేసీఆర్ మాటిచ్చారు కూడ.దాంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖ పనులను మొదలు పెడుతోంది.ఆ పనుల్లో భాగంగా ఖమ్మం జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నేతలు ఏజెన్సీలోకి వెళ్లారన్న వార్త రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అవడమే కాక...తెలంగాణ మావోయిస్టు పార్టీ నేత వారిని కిడ్నాప్ చేశామంటూ లేఖ విడుదల అవడంతో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆందోళనకు నెట్టేయడం వెనక ఉన్న అంశాలను.. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి.ఎందుచేత నంటే గత మూడు రోజుల నుంచి మూడు జిల్లాల పరిసర అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసుల బలగాలను వెనక్కి పంపించాలంటున్న తెలంగాణ మావోయిస్టు కమిటీ..వరంగల్ లో జరిగింది బూటకపు ఎన్‌కౌంటర్ నేనని ప్రగాఢంగా నమ్ముతోంది. దీనికితోడు తెలంగాణ రాష్ట్రాన్ని ఆనుకుని ఉన్న ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర సుకుమా జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగిందని ప్రసార మాధ్యమలో వార్తలచ్చిన ఇప్పటివరకు ఒకటో,రెండోమృతదేహాలు లభ్యం అయినా తెలంగాణ రాష్ట్రం సైతం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇప్పటికే రాష్ట్ర పోలీస్ బలగాలకు అంది సమాచారంతో ఆదిలాబాద్,కరీంనగర్,ఖమ్మం,సరిహద్దు ప్రాంతాల్లో మావోలున్నట్టు సమాచారం అందుకున్న గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వస్తున్న దరమిలా,టీఆర్ఎస్ నేతల కిడ్నాప్ రాష్ట్ర ప్రభుత్వానికి పెన కలకలమే.రాష్ట్రం ఏర్పాటై దాదాపు 18 నెలల తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను,చేపడుతున్న పనులను పరిశీలిస్తున్న మావోలు... తమదైన స్టైల్ లో విరుచుకుపడుతున్నారనటానికి జరుగుతున్న అంశాలు ఓ మచ్చుతునక.మరో వైపు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ ల ఇళ్ల పథకం మావోలకు నచ్చడం లేదా అన్న కోణంతోనే ... ఖమ్మం జిల్లాకు చెందిన ఆరుగురు నేతలు ఏజెన్సీలోకి చర్చలకు వెళ్లినట్టుగా పరిస్థితులు వ్యక్తమవడం విడ్డూరమే.ఆదిలాబాద్ కరీంనగర్ లో ఎన్ కౌంటర్ జరుగుతున్న సందర్భంలోనే టీఆర్ఎస్ నేతల కిడ్నాప్, ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మావోల సానుభూతి పరుల అరెస్ట్...ఇలా ఇవి జరుగుతుండగానే ఖమ్మం సరిహద్దు ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర సుకుమా జిల్లాలో భారీ ఎన్ కౌంటర్. ఈ ఘటనలే రాష్ట్ర ప్రభుత్వానికి ఓ అగ్ని పరీక్షగా పరిణమిస్తున్నాయి. జరుగుతున్న మావోల చర్యలకు రాజకీయం తోడవడంతో ఏమిటన్న కోణంలోనూ ప్రభుత్వం ఆలోచించాలి. ఎందుచేతనంటే ఖమ్మం జిల్లా కు చెందిన ఆరుగురు టీఆర్ఎస్ నేతలు..రెండు రోజుల క్రితమే ఏజెన్సీలోకి వెళ్లారన్న సమాచారం ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం పునరాలోచనలో పడింది.మరోవైపు వాళ్లంతా ఎందుకు వెళ్లారో గ్రామస్థులు సైతం నోరు మెదకపోవడం వెనుక పెద్ద ప్రణాళికే ఉందన్న విషయం స్పష్టమవుతోంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో ఘటన అదీ మావోలకు చెందిన అంశాలు తెరమీదకు రావడంతో టీఆర్ఎస్ ప్రభుత్వం నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎందుచేతనంటే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆ ఉద్యమానికి ఊపిరి పోసిన పొలిటికల్ పార్టీగా తెలంగాణ రాష్ట్ర సమితి చరిత్రలో ఇప్పటికే నిలిచిపోయింది. అనూహ్యంగా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలనలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఇవ్వడంతో టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసి సీఎంగా కేసీఆర్ ను కూర్చోబెట్టారు. అయితే అనుకున్నట్టుగా రాష్ట్రం ఏర్పడి అతి కొద్ది నెలలలోనే ప్రజలకు ఆశించిన మేర పథకాలు ప్రవేశ పెట్టి శభాష్ అనిపించుకుంటున్నారు. వాజ్‌పాయి ప్రభుత్వం హాయంలో ఏర్పడ్డ మూడు రాష్ట్రాల్లోనూ ఇంతగా అభివృద్ధి జరగలేదన్నది తాజా లెక్కలే స్పష్టం చేస్తుండటం విశేషం.అయితే కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అంశం...మావోలకు నచ్చడం లేన్నట్టుగా తెలుసుకున్న ఏజెన్సీకి చెందిన టీఆర్ఎస్ నేతలు వారితో చర్చకు వెళ్లినట్టు కిడ్నాప్ వెనుక ఆంతర్యం తెలుసుకోవలి ఉంది. ముఖ్యంగా సీఎం ఇలా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించారో లేదో. తక్షణం టీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు ఏజెన్సీకి వెళ్లి చర్చించినట్టు వస్తున్న వార్తలపై భిన్న కథనాలు వినిస్తున్న తరుణంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలపైనే అందరి దృష్టి. రోజుల వ్యవధిలోనే మూడు జిల్లా పరిధిలో మావోలకు చెందిన అంశాలు జరగడం వెనక బలమైన కారణాలను టీఆర్ఎస్ ప్రభుత్వం తెలుసుకోవల్సిన అవసరం ఉంది.

చిరుమామిళ్ల రూపుమార్చిన 'శ్రీమంతుడు'

# గ్రామ రూపురేఖలు మార్చిన దాత రామిరెడ్డి

**రావాప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఆధునిక గ్రామంగా గుంటూరు జిల్లాలోని చిరుమామిళ్ల రూపుదిద్దుకుంది. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లిష్ మీడియం పాఠశాలలు గ్రామంతో ఏర్పాటయ్యాయి. చిన్న ఫ్యాక్షన్ గ్రామమైన చిరుమామిళ్లకు వ్యాపారవేత్త అయిన ఎన్.రామిరెడ్డి అధునిక సొబగులు అద్దారు. కొన్నాళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసింది. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు లేదా వ్యక్తులు ఎవరైనా గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయవచ్చు. ఇటీవల విజయవంతమైన మహేష్ బాబు నటించిన శ్రీమంతుడు చిత్రం కూడా ప్రజల్లో వెనుకబడిన గ్రామాల దత్తతపై ఆసక్తిని పెంపొందించింది. అయితే రామిరెడ్డి మాత్రం చిరుమామిళ్లను ఈ మధ్య కాలంలో దత్తత తీసుకోలేదు. ఏడేళ్ల కిందటే ఆయన ఈ మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టారు. గతంలోనే సిమెంట్ రోడ్లు నిర్మించి అన్ని ఇళ్లకు మంచినీటి సరఫరాకు కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయించారు. ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల, హైస్కూళ్లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను నిర్మించడమే కాకుండా 50 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ తాను చిరుమామిళ్ల వాసినైనప్పటికీ హైదరాబాద్‌లో స్థిరపడ్డాడని, దీంతో అనేక సంవత్సరాల పాటు సొంతూరుకు వెళ్లలేకపోయాయన్నారు. అయితే ఏడేళ్ల క్రితం గ్రామాన్ని సందర్శించినప్పుడు అక్కడి పరిస్థితులు తనను కలచివేశాయని చెప్పారు. కులాల వారీగా పాఠశాలలు ఉండడం విస్మయం కలిగించిందన్నారు. స్థానికుల నుంచి వ్యతిరేకత ఎదురైనా పోరాడి అందరికీ ఒకే పాఠశాలలు ఏర్పాటు చేయించగలిగినట్లు తెలిపారు. హైస్కూలు నిర్మాణానికి స్థానికులు మూడు ఎకరాల భూమిని ఉచితంగా అందించగా తాను 1.40 కోట్లను వెచ్చించి భవనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఇప్పటివరకు గ్రామం కోసం రూ.4 కోట్లు ఖర్చు చేశానని, గ్రామస్తుల సహాయ సహకారాలతో చిరుమామిళ్లను అభివృద్ధి చేసినట్లు ఆయన వివరించారు. రామిరెడ్డి వంటి వ్యక్తులు ఊరికి ఒకరున్నా రాష్ట్రంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయనడంలో అతిశయోక్తి లేదు.

# ఓరుగల్లు తీర్పు....ఎటు?

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారాలు చేపట్టిన రెండు పార్టీలకు, 17 నెలల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో పాలన సాగించిన అప్పటి అధికార పార్టీకి, సరిగ్గా పదేళ్ల క్రితం నాటి ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన పార్టీకి... జరిగిన వరంగల్ లోక్ సభ ఉప ఎన్నిక అగ్ని పరీక్షనే చెప్పాలి. తెలంగాణను ఇచ్చింది తామేనని కాంగ్రెస్, 60 ఏళ్ల పోరాట పటిమ వల్లే మా రాష్ట్రం సాధ్యమైందంటూ అధికార పార్టీ, తాము అధికారంలోకి రావడంల్లే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వెళుతోందంటూ బీజేపీ ఇలా తలో పార్టీ గొప్పలు చెప్పుకుంటూ సాగుతున్న ఉప ఎన్నిక ప్రచార గడవు ముగిసినట్టే. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం అధికార పార్టీకి నోటీసులు ఇచ్చి...అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. అధికార పార్టీ కేవలం ప్రాంతీయ పార్టీ కావడంతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో సీఎం,డిప్యూటీ సీఎం ఇలా మంత్రులంతా తమ అభ్యర్థి గెలుపునకై జరిగిన ప్రచార పర్వంలో పాల్గోనడం ఒక ఎత్తు అయితే. తెలంగాణను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఆ తెలంగాణ బిల్లుపై సంతకం పెట్టిన అతిరథులైన లోక్ సభ మాజీ స్పీకర్ మీరా కుమార్,కేంద్ర మాజీ హోం మంత్రి షిండే, గులాం నబీ ఆజాద్ వంటి హేమాహేమీలతో ప్రచారాన్ని నిర్వహించింది కూడ. ఇక ప్రత్యేక రాష్ట్రం వచ్చిన, దాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం...ఈ లోక్ సభ ఉప ఎన్నికలో గెలిచి రాష్ట్ర ప్రజల్లో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న చర్యలను తీసుకెళ్లే విధంగా కేంద్ర మంత్రులతో ప్రచారాన్ని సైతం నిర్వహించింది. ప్రచార పర్వంలో తురుపు ముక్కలా వైఎస్ఆర్‌పార్టీ సైతం తన అభ్యర్థిని నిలపడంతో తెలంగాణలోనూ ఆ పార్టీకి బతికించుకునేందుకు స్వయంగా పార్టీ అధినేత రెండు రోజుల ప్రచారం నిర్వహించారు. ఇక ప్రచార పర్వం ముగిసింది...అభ్యర్థుల జాతకాలు ఓటర్ల వేలి ముద్రలపైనే ఆధార పడి ఉందనే చెప్పాలి. దీంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని పార్టీలు పడరాని పాట్లు పడ్డాయి. అయితే ఈ వరంగల్ లోక్ సభ ఉప ఎన్నిక...టీఆర్ఎస్ ఎంపీగా ఉన్న కడియం శ్రీహరి రాజీనామా చేయడంతో అనివార్యమైంది. దీంతో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన కడియం శ్రీహరే...ఉప ఎన్నికల బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకున్నారనే చెప్పాలి. పార్టీ అభ్యర్థి దయాకర్ గెలుపునకై కడియం నేతృత్వంలో గులాబీ దండు యావత్తు ప్రచార పర్వంలో మునిగింది కూడ. 17 నెలల క్రితం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం మూలాలను అటు కాంగ్రెస్,ఇటు టీఆర్ఎస్ మరిచి ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకోవడం విచారకరమే. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఎట్టకేలకు రాష్ట్రం ఆవిర్భావంతో తీరడంతో...కేవలం స్వార్ధం కోసం వచ్చిన వరంగల్ లోక్ సభ ఉప ఎన్నికను అన్ని పార్టీల తమకను కూలంగా మార్చుకుంటున్నాయి. అరవై ఏళ్ల క్రితం వచ్చిన తెలంగాణ సాయుధ పోరాటంలో...దాదాపు వందల మంది ప్రజలు అప్పటి రాజకీయ నేతల స్వార్ధం పుణ్యమా అశువులు బాసిన అంశాన్ని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వచ్చిన తొలి లోక్ సభ ఉప ఎన్నికల ప్రచార పర్వంలో ఏ ఒక్క పార్టీ మననం చేసుకోక పోవడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమే.గడచిన సార్వత్రిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని తెస్తే..ఆ ఎన్నికల ప్రచారంలో కమలాన్ని గెలిపిస్తే తొలి సంతకం తెలంగాణ రాష్ట్రంపైనే అంటూ బీజేపీ సైతం శుష్క వాగ్దానాలను చేసిన సంగతి ఎప్పటికీ తెలంగాణ ప్రజలు మరచిపోరు. ఇప్పుడు అధికార పార్టీ పాలనలోనే తొలిసారిగా వచ్చిన వరంగల్ లోక్ సభ ఉప ఎన్నిక లో గెలుపోటములను ఓటరు మహాశయుడే నిర్ణయించాల్సి ఉంది. ఒకరు తెలంగాణ కోసం సీఎం పదవిని వదులుకున్నానంటే...ఇంకోకరు తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే మీరే సీఎం కావాలన్న ప్రతిపాదనను తిరస్కరించారట. ఇంకొకరు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితుడే నే సీఎం చేస్తానని చెప్పిన నేత, ఇంకొకరు రెండు పార్టీల మధ్య చీకటి దోస్తి అని అభివర్ణిస్తూ ఉప ఎన్నిక ప్రచారంలో సరి కొత్త ఆలోచనలను రాష్ట్ర ప్రజల ముందుంచాయి రాజకీయ పార్టీలు. ప్రస్తుతం బంగారు తెలంగాణ కోసమే అన్నట్టుగా అధికార పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన అంటూ కాంగ్రెస్ పార్టీ, అభివృద్ధి మంత్రంతో బీజేపీ ఇలా మూడు పార్టీల మధ్య గెలుపోటములు నువ్వా ,నేనా అన్నట్టుగా ప్రచారం సాగింది. ఇప్పటికే గెలుపోటములపై ఏ పార్టీకున్న అంచనాలు ఆ పార్టీకున్నా...మాజీ ఎంపీ వ్యవహారంతో కాంగ్రెస్ ను నమ్మే స్థితిలో ఓటర్లు లేక పోగా,అధికార పార్టీకే ఉప ఎన్నిక ఓటర్లు పట్టం కడతారన్న ఊహాగానాలు ఇప్పటికే తెరమీదకు వచ్చాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఇంటలిజెన్స్ కూడా అధికార పార్టీకే ఉప ఎన్నిక ఫలితం లాభం చేకూరుతుందని ప్రాథమికంగా నివేదిక ఇచ్చి నట్టు తెలియడంతో టీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నది కూడ. ఏతావాత... వరంగల్ లోక్ సభ ఉప ఎన్నిక ఫలితాలు 17 నెలల క్రితం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం పై ప్రభావం చూపుతుందనే చెప్పాలి.

# ఆరనీకుమా ఈ.. దీపం.. !

# కార్తీక దీపం




కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనది. కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అనగా కార్తీక మాసములో శుక్ల పక్షము నందు పున్నమి తిథి కలిగిన 15వ రోజు. ఈ పౌర్ణమి అత్యంత మహిమాన్వితమైనదని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి పవిత్రమైనది. మహా శివరాత్రితో సమానమైన ఈ పుణ్య దినాన్ని "త్రిపుర పూర్ణిమ", "దేవ దీపావళి" అని కూడా అంటారు.

మహాభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమిగా పేర్కొనబడింది. ఈ రోజు అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైనదే. ఈ రోజున శివాలయాలలో రుద్రాభిషేకం చేయించిన వారికి సకల సంపదలు దరి చేరుతాయి. ఇందులో భాగంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకాలను చేయించినట్లైతే కోటి జన్మల పుణ ఫలం ప్రాప్తిస్తుందని విశ్వాసం. అంతే కాకుండా పౌర్ణమి రోజున కేదారేశ్వర వ్రతమును చేసినట్లయితే శుభం చేకూరుతుంది. ఈ రోజున సన్నిహితులకు కార్తీక పురాణ పుస్తకాలను శుభాకాంక్షలు తెలుపుతూ అంద చేయడం వలన పుణ్యం లభిస్తుంది. ముఖ్యంగా మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పము, తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలను దానంగా ఇవ్వడం చాలా మంచిది. ఇంకా దేవాలయాలలో సహస్ర లింగార్చన, మహా లింగార్చనలు చేసిన వారికి సర్వ శుభాలు ప్రాప్తిస్తాయని పురాణ వచనం. ఏ నది తనకు దగ్గరలో ఉంటే ఆ నదిలో ప్రాత:కాలమున స్నానము చేయాలి. ఒకవేళ నదులు అందుబాటులో లేనప్పుడు నూతి దగ్గర గాని, చెరువునందు గాని స్నానము చేయవచ్చును. స్నానం చేసేటప్పుడు ఈ క్రింది శ్లోకాన్ని చదువుకోవాలి.

**గంగే చ యమునేచైవ గోదావరి సరస్వతి**
**నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిథిం కురు!!**

తల స్నానం చేసి, తెలుపు దుస్తులను ధరించి శివ, పార్వతీ దేవీల పటానికి పుసుపు కుంకుమ పువ్వులతో అలంకరించాలి. నైవేద్యంగా బూరెలు, గారెలు, అన్ని ఫలాలను సమర్పించుకోవచ్చు. దీపారాధనకు మట్టి ప్రమిదలు, 1008 వత్తులు తీసుకోవాలి. నక్షత్ర హారతికి ఆవునేతిని, దీపారాధనకు నువ్వుల నూనె వాడాలి. నుదట విభూది ధరించి ఓం నమ:శివాయ మంత్రాన్ని 108 సార్లు జపించాలి. జపమునకు రుద్రాక్ష మాల వాడాలి. పూజ చేసేటప్పుడు పడమర వైపు కూర్చోవాలని పండితులు చెబుతారు.

ఈ రోజు సాయంత్రం శుచిగా ఉసిరికాయపై దీపాలు వెలిగించాలి. బియ్యప్పిండితో ప్రమిదలు చేసి ఆవు నెయ్యితో దీపాన్ని వెలిగించాలి. అనంతరం బ్రాహ్మణులకు దానం ఇవ్వాలి. దీపారాధనకు ఆవు నెయ్యి దొరకకపోతే నువ్వుల నూనె కూడా వాడవచ్చు. కార్తీక మాసంలో దీపదానం చేస్తే పుణ్యమని అంటారు. దీప దానం చేయాలనుకున్న వారు పత్తితో స్వయంగా వత్తులు చేసుకోవాలి. ఈ నెలలో వచ్చే నాలుగు సోమవారాలలో శివుని పూజించడంతో పాటు ఉపవాస వ్రతాలు చేస్తే మంచిది. ఈ నెలలో వచ్చే అమావాస్యనాడు దేవాలయాలలో రకరకాల దీపారాధనలతో అలంకరిస్తారు. ఎవ్వరు ఎన్ని దీపాలు పెడితే అంత పుణ్యం వస్తుందని ప్రతీతి. కార్తీక మాసంలో వెలిగించే దీపాలను దర్శించడం వలన మనుష్యులతో పాటు సమస్త జీవరాసులకు పునర్జన్మ ఉండదని పురాణాల్లో ఉంది. దేవాలయాలలో చేసిన దీపారాధన వలన పుణ్య లోకాలు లభిస్తాయని నమ్ముతారు. కార్తీక మాసంలో



దీపదానం చేయడం వలన జన్మాంతర పాపాలు నశిస్తాయంటారు.

ఈ రోజున దీపం వెలిగిస్తే మనం తెలిసి తెలియక చేసే పాపాలన్నీ హరించుకు పోతాయి. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సముద్రంలో లేదా నదిలో స్నానం చేయడం శుభప్రదం. కార్తీక పౌర్ణమి నాడు రోజంతా ఉపవాసం ఉండి, సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక వత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి. ఈ వత్తులతో కొందరు దీపాలను అరటిదొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు. ఇంకొం దరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవుని ముందు లేదా తులసి కోట ఎదుట దీపం వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు శివాలయంలో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలనూ పూజించడమే. సకల పుణ్య నదులలో స్నానం చేసిన ఫలం దక్కుతుంది.

కార్తీక మాసం అంతా స్నాన, దాన, జప, ఉపవాసాలు చేస్తే మంచిదని ధర్మ శాస్త్ర గ్రంధాలు చెబుతున్నాయి.

అలా చేయడం కుదరని వారు ఏకాదశి, ద్వాదశి, చతుర్దశి, పౌర్ణమి రోజులలో ఏదో ఒక దానిని ఆచరించినా సరిపోతుంది. అందుకు కూడా శక్తి లేని వారు పౌర్ణమి నాడు శివాలయంలో దీపం వెలిగించినా పౌండరీక యజ్ఞం చేసినంత ఫలం లభిస్తుందనీ ప్రతీతి. అదే కార్తీక పౌర్ణమి ప్రాశస్త్యం.

పౌర్ణమి ప్రతి నెలా వస్తుంది. కాని చంద్రుడు కృత్తికా నక్షత్రంలో కలిసి ఉండే కార్తీక పౌర్ణమికి ఉండే ప్రత్యేకత మరే పౌర్ణమికి ఉండదు. ఖగోళపరంగా చూస్తే ఏడాది మొత్తం మీద జాబిలి ఆ రోజు ఉన్నంత ప్రకాశంగా మరే రోజు ఉండదు. అంతలా వెలిగిపోయే వెన్నెలకే కన్ను కుట్టేలా గుడి ప్రాంగణాలు, జలాశయాలు కార్తీక దీపాలతో శోభాయమానంగా వెలిగిపోతుంటాయి ఆ రోజు.

పెళ్ళి కాని అమ్మాయిలు కార్తీక దీపాలను నదుల్లో వదిలి, రాత్రికి తులసి కోటలో ఉసిరికొమ్మ పెట్టి తులసి పక్కన రాధాకృష్ణుల విగ్రహాన్ని ఉంచి పూజిస్తే కోరుకున్న వ్యక్తి భర్తగా వస్తాడని విశ్వసిస్తారు. ముఖ్యంగా కార్తీక [illegible] నాడు ముత్తైదువులు రెండు రకాల నోములు నోచుకుం టారు. ఒకటి కార్తీక చలిమిళ్ళ నోము, ఈ నోము కోసం కార్తీక పౌర్ణమి నాడు చలిమిడి చేసి మొదటి సంవత్సరం ఐదుగురు ముత్తైదువులకు, ఆపై సంవత్సరం పది మందికి మూడో ఏడాది పదిహేను మందికి చొప్పున వాయినాలిస్తారు. రెండోది కృత్తికా దీపాల నోము. ఆ రోజురాత్రికి శివాలయంలో 120 దీపాలను వెలిగిస్తారు. తరువాతి సంవత్సరం 240 దీపాలు వెలిగిస్తారు, ఆ పై సంవత్సరం 360 దీపాలు శివాలయంలో వెలిగిస్తారు. ఈ నోములు నోచుకుంటే శివ సాన్నిధ్యం లభిస్తుం దని పురాణ కధనం.

ఇంకా-కార్తీక పౌర్ణమి నాడు నమక, చమక సహిత మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేస్తే శివుడు ప్రసన్నడు అవుతాడని పురాణాలు చెబుతున్నాయి.

ఆ రోజున ఉసిరికాయ దానం చేస్తే దారిద్ర్యంతొలిగి పోతుందట. లలితా సహస్ర నామ స్తోత్రాన్ని భక్తితో పఠిస్తే ఆ దేవి సకల ఐశ్వర్యాలను అందిస్తుందట.

దీపం అంటే అగ్ని, జ్ఞానానికి ఆనందానికి సిరి సంపదలకూ ప్రతీక. దీప కాంతిలోఉండే ఎరుపు, పసుపు, నీల కాంతులు ముగురమ్మలకూ సంకేతం అనే నమ్మిక. దీపారాధన వల్ల శివుని అనుగ్రహం కలుగుతుందని పురాణ ప్రతీతి. వెలిగించే వాళ్ళకి సహాయకులుగా ఉన్నా కొడి గట్టబోతున్న దీపానికి నూనె పోసినా కూడా ఆ పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలాగే ఈ రోజున కంచు పాత్రలో ఆవు నెయ్యిపోసి దీపం వెలిగిస్తే పూర్వ జన్మలో చేసిన పాపాలు నశిస్తాయని కార్తీక పురాణం చెబుతోంది. ఇలా ఎన్నో రకాల పౌరాణిక ప్రాశస్త్యం ఉంది కాబట్టే కార్తీక పౌర్ణమి నాడు శివాలయాలలో రాత్రంతా దీపాలు వెలిగిస్తారు. వాటినే దీప మాలలుగా పిలుస్తారు. గుడి ప్రాంగణాల్లో మెట్లన్నీ దీపాల అమరికతో శోభాయమానంగా కనిపిస్తాయి.



## భిన్నత్వంలో ఏకత్వం అంటే..

# అసహనత..?

బ్రిటన్‌లో మూడు రోజులుగా పర్యటిస్తున్న భారత ప్రధాని మోడీ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూనే... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత దేశగణతంత్ర దినోత్సవానికి నాటి బ్రిటన్ రాణి ఎలిజబెత్ హాజరైన ఫొటోలను ప్రస్తుతం ఆ దేశపు రాణి ఎలిజబెత్ ఇచ్చిన విందుకు హాజరైన మోడీ ఇరు దేశాల మధ్య స్నేహం,సౌభ్రాతృత్వం కోరుకుంటున్నామని చెప్పి సమానత్వాన్ని చాటి చెప్పారు. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వాన్ని భారత్ కోరుతోందన్న కోరికను ప్రధాని మోడీ ఎట్టకేలకు స్పష్టం చేసారు.. అయితే భారత్ లో నెల రోజులుగా పెల్లుబుకుతున్న 'అసహనం' బ్రిటన్ లో కూడా పాకడంతో దాదాపు 200 మంది రచయితలు ప్రధాని డేవిడ్ కామెరూన్‌ను లేఖ ఇవ్వడం...పదేపదే ఆ దేశ మీడియాలో ప్రధాని మోడీ వ్యవహార శైలిపై కథనాలు వెలువడ్డ నేపథ్యంలో వాటిని ప్రస్తావిస్తూ... పత్రికలు, ఛానళ్ల ప్రసారాలు భారత్ కు కొలమానం కాదని చెప్పి... అవి కేవలం పోర్ట్ ఎస్టేట్ చెప్పడం కాస్త ఆలోచించాల్సిందే.అక్కడ ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఒకప్పటి ఆంగ్ల పత్రికలైన బ్లిట్జ్,ఇటీవలే వచ్చిన పలు ఛానళ్ల ప్రపంచ వ్యాప్తంగా చర్చించాలని ఓ నిర్ణయానికి రావడం విశేషం. పత్రికలు సమాజాన్ని శాసిస్తాయన్న అర్థం వచ్చే రీతిలో విదేశాలలో ప్రధాని మోడీ చేసి వ్యాఖ్యలను స్వదేశంలో బీజేపీ పత్రికలుగా ముద్ర పడ్డ ఆర్గనైజర్,శివసేన పత్రికైన పాంచజన్య తదితర పత్రికలు ఏ విధంగా స్వీకరిస్తాయో. దాదాపు ఏడాదిన్నర నుంచి జరుగుతున్న మోడీ ప్రభుత్వ పాలనలో నెల రోజుల క్రితం ఉప్పెనెలా వచ్చిన అసహనత అంశం..విదేశాలలో కూడా పెకిలికడంతో దేశ, విదేశాలలో కాస్తో కూస్తో ఆ నిరసనక అర్థం ఉందనే విషయాన్ని ఇప్పటికే ప్రధాని మోడీ గ్రహించాలి.దేశ అభివృద్ధిపై గత ప్రభుత్వ పాలనకు వచ్చిన లోటు పాట్లను ప్రస్తావించగా విదేశాలతో సమానత్వాన్ని కోరుకుంటున్నామని ప్రధాని మోడీ బ్రిటన్ లో ఎన్‌ఆర్‌ఐ భేటీలో ఉద్ఘాటించినా, ఒక్క రోజు ముందు ఆ బ్రిటన్ లోనే లండన్ డౌనింగ్ స్ట్రీట్ లో రచయితలు నిరసనలు ఎందుకో ఈ పాటికే ప్రధాని మోడీకి అర్థమై ఉంటుంది. ఓ వైపు భారత్ ను ప్రపంచానికే అగ్ర దేశంగా ఉంచాలన్న తాప్రతయంతో ప్రధాని మోడీ తీసుకుంటున్న చర్యలు అర్ధం చేసుకోవాలా లేక..ఆధిపత్య పోరు కోసం సంఘ పరివార్ శక్తులు తమ బుద్ధితో ప్రధానిని తప్పుదోవ పట్టిస్తున్నాయా. ఇదే ప్రధాని గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ కొట్టి గుజరాతీయుల మనసును గెలుచుకున్న మోడీ.. ఇప్పుడు బారత దేశ ప్రధానిగా దేశాన్ని ముందుకు నడిపించడంతో విఫలం అవుతున్నారాంటే..బీజేపీ కురువృద్ధుడు అద్వానీ చేసిన వ్యాఖ్యలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు బ్రిటన్ లో పర్యటిస్తున్న ప్రధానిమోడీ కి అక్కడి మీడియా,పత్రికల్లో ప్రధాని వ్యవహార శైలిపై వస్తున్న కథనాలకు సమాధానం చెప్పకుండా దేశాన్ని చానళ్లు పత్రికలు నడిపించలేవని చెప్పడం కాస్త తన అసహనానికి నిదర్శనమే. స్వాతంత్ర్యం రాక ముందు నుంచి బ్రిటన్ లో పలు వార్త పత్రికలు ఆది నుంచి భారత కు కాస్త అయినా వ్యతిరేక కథనాలను ప్రచురించేటివే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 60 ఏళ్ల తర్వాత తొలిసారిగా పూర్తి మెజార్టీ స్థాయిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సందర్భంలో ఈ తరహా వ్యాఖ్యలు,ఆందోళనలు రావడం సహజమేనని ఆ పార్టీ కొట్టిపారేయడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. వస్తున్న అసహనత..బ్రిటన్‌లో పత్రికలు ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకుని ప్రచురించడం దేశ,విదేశాల్లో



ప్రధానికి ఇంతవరకు వచ్చిన క్రేజ్ పై ప్రభావం చూపుతుందని చెప్పనక్కరలేదు. ఆర్ఎస్ఎస్ వ్యక్తిగా ముద్ర పడ్డ ప్రధాని మోడీ ,ఆయన శిష్యుడు అమిత్ షాలపై ఇప్పటికే భారత్ లో కొంతమంది నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. బ్రిటన్ లో పర్యటిస్తున్న ప్రధాని మోడీ..తనపై వచ్చిన వార్తలకు సున్నితంగానే వాటిని త్రోసి పుచ్చడం ఆయన పనితీరుకు ఓ మచ్చు తునకే. అయితే రెండోసారి బ్రిటన్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోడీకి...అదీ ఆ దేశ ప్రధాని డేవిడ్ కామెరూన్, రాణి ఎలిజిబెత్‌లను కలిసిన సందర్భంలోనూ ఈ తరహా అంశాలను ప్రస్తావించడం బట్టే...వాటికి ప్రాధాన్యత పెరిగింది. పత్రికలు,ఛానళ్లు దేశాన్ని నిర్దేశించలేవని చెప్పినా...అసహనతపై ప్రధాని మోడీపై ఆయా పత్రికలు,ఛానళ్లు ముప్పేట దాడిని తమ కథనాల ద్వారా చెబుతున్నాయని బ్రిటన్ లో ఆయన ప్రస్తావించడం దేశ, అంతర్జాతీయ పత్రికలు ఏ విధంగా అర్థం చేసుకుని ముద్రిస్తాయో వేరేగా చెప్పనక్కరలేదు.

బ్రిటన్ లో పర్యటిస్తూనే భారత్..విదేశాలతో సమానత్వం కోరకుంటోందంటూ భిన్నత్వం ఏకత్వం అంటూ దేశ పురణా చరిత్రను ఉటంకించే యత్నం చేసిన ప్రధాని మోడీ..ఫస్ట్ దవలప్ మెంట్ ఇండియా అంటూ ఎఫ్‌డీఐ కి అర్థం చెప్పి మేక్ ఇన్ ఇండియాకు మరింతగా ఊతమిచ్చారు. కాని అసహనతపై ప్రపంచ వ్యాప్తంగా అదీ యూకే కేంద్రంగా వస్తున్న నిరసనలతో బ్రిటన్‌లో ప్రధాని మోడీ పర్యటన ఏ విధంగానైనా చూసినా చిరస్థాయిగా మిగిలిపోతుంది.

## కొత్త వ్యాపారాల నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదు

### మధ్య తరహా పరిశ్రమల శాఖా మంత్రి కల్‌రాజ్ మిశ్రా

ఢిల్లీ : కొత్త వ్యాపారాల నమోదుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆధార్ తప్పనిసరి కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. బుధవారం ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో మధ్యతరహా పరిశ్రమల శాఖా మంత్రి కల్‌రాజ్ మిశ్రా మాట్లాడుతూ వ్యాపారాల నమోదు కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో ప్రారంభించామని, అయితే అందుకు ఆధార్ తప్పనిసరి అన్న వార్తలు వచ్చాయన్నారు. అయితే అటువంటిదేమీ లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు 48,000 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు.

## పసిడి బాండ్లకు గిరాకీ

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పసిడి బాండ్లకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు పసిడి బాండ్లకు రూ.100 కోట్లకు పైగా విలువైన దరఖాస్తులు వచ్చిన్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు. పసిడి నగదీకరణ పథకానికి మాత్రం ఆశించినంత స్పందన లభించలేదు. దీనికి మరింత సమయం పడుతుందని భావిస్తున్నారు. ఈ పథకం ప్రచారానికి అవసరమైన ఏర్పాట్లు, మౌలిక సౌకర్యాలు కల్పించనున్నట్లు అధికారులు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి పసిడి బాండ్ల ద్వారా రూ.150 కోట్లను సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. గ్రాముకు రూ.2684 చొప్పున చెల్లించి ఈ బాండ్లను కొనుగోలు చేయవచ్చు. ఈ పథకానికి నవంబరు 5వ తేదీ ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల 20తో ముగియనుంది. ఎనిమిదేళ్ల కాలవ్యవధిగల ఈ పసిడి బాండ్లపై సాలీనా ప్రభుత్వం 2.75 శాతం వడ్డీ చెల్లిస్తుంది.

## దక్షిణాఫ్రికాలో అరుదైన వజ్రం లభ్యం

జోహన్స్‌బర్గ్ : వజ్రాలకు పెట్టింది పేరు దక్షిణాఫ్రికా దక్షిణాఫ్రికాలో అరుదైన వజ్రం బయటపడింది. బత్స్వానాలోని ఓ గనిలో ఏ 1111 క్యారట్ల అత్యంత నాణ్యమైన పెద్ద వజ్రం దొరికింది. గత శతాబ్ద కాలంలో దొరికిన వజ్రాల్లో ఇదే పెద్దది కావడం విశేషం. 1905లో దక్షిణాఫ్రికాలో ప్రిటోరియా సమీపంలో 3106 క్యారట్ల పెద్ద వజ్రం బయటపడింది. పరిమాణంలో ఇది అత్యంత పెద్దది కాగా, తాజా వజ్రం రెండోదని మైనింగ్ కంపెనీ లుకారా డైమండ్ కార్పొరేషన్ వెల్లడించింది. ప్రపంచంలోనే నాణ్యత, పరిమాణంలో ఇది రెండో పెద్ద వజ్రమని ఓ ప్రకటనలో తెలిపింది. కాగా దీని విలువ ఎంతన్నది నిర్ధారించాల్సివుంది. అయితే ప్రపంచంలో చాలా విలువైన వజ్రమని వర్తకులు, మైనింగ్ నిపుణులు చెప్పారు. ఈ వజ్రాన్ని సానబెట్టి తుది మెరుగులు దిద్దిన తర్వాత విలువను అంచనా వేయనున్నారు.



## సహజ వనరులను పరిరక్షించండి

**రావా ప్రతినిధి, హైదరాబాద్ :** భూమి లభ్యత తరిగిపోతోంది, మరో వైపు జనాభా పెరుగుతోంది, ఈ తరుణంలో సహజవ నరులను పరిరక్షించడం ద్వారా దేశ ప్రజల కు ఆహారం, నీరు నిరంతరం అందించాలని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ నొక్కి చెప్పారు. గోవింద్ వల్లభ్ పంత్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం 29వ స్నాత కోత్సవంలో ఆయనపై విషయాన్ని పేర్కొన్నారు. 120 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోతోంది. ఈ స్థితి వివిధ దశల్లో ఉంది. అందువల్ల సుస్థిరమైన భూ వినియోగ విధానాలను, భూసార పరిరక్షణ చర్యలను అవలంబించాలని రాష్ట్రపతి కోరారు. మనం ఆహార కొరత సవాలును అధిగమించాం, ఇప్పుడు జనాభా పెరుగుతుండగా భూమి లభ్యత తరిగిపోతుంది. భూసారం, నీటినాణ్యత తరిగిపోతున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులు తరుగుతున్నాయి. దేశ జనాభాకు తగినంత ఆహారం సరఫరా చేయడానికి అవసరమైన ఆహార ఉత్పత్తిలో పోషకవిలువల స్థాయి ముఖ్యమైందని రాష్ట్రపతి అన్నారు. పిల్లల్లో పోషకాహారలోపం, తక్కువ బరువు, అధిక మరణాలు లాంటి అంశాల్లో 104 దేశాల్లో భారత్ 80వ స్థానంలో ఉందని 2015ప్రపంచ ఆకలి సూచిక తెలియచేస్తుందని ఆయన అన్నారు. నిర్ణీత గడువు లోపల దేశంలో పౌష్టికాహార స్థితిని మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆయన సూచించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ప్రధాన పాత్ర వహిస్తోందని ఈ రంగంపైన 50 శాతం పైగా ప్రజలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఆయన అన్నారు. ఈ రంగం ఆరోగ్యకరంగా ఉంటే ఆహార భద్రత చక్కగా ఉంటుందని ఆయన అన్నారు. 1960లలో ప్రభుత్వం చేపట్టిన పరిశోధనా అబివృద్ధి కార్యక్రమాలు అధిక దిగుబడినిచ్చే విత్తనాల వినియోగం, ధాన్యం సేకరణ, మెరుగైన వ్యవసాయ పద్ధతులు మూలంగా ఆహార ఉత్పత్తి వేగంగా పెరిగింది. దేశంలో విచక్షణారహితంగా భూమిని వినియోగించుకోవడం వల్ల వాతావరణంలో మార్పుకి, జీవన వైవిధ్యం దెబ్బతినడానికి దారి తీసిందని ఆయన అన్నారు. ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు నూతన విధానాలను అవలంబించాలని రాష్ట్రపతి సూచించారు. నీరు, ఇంధనం, పోషకాహారం అవసరాలు పెరుగుతున్నాయని, తక్కువ వనరులతో ఎక్కువ ఉత్పత్తులు సాధించడం ఎలా అనేది ప్రణాళిక రూపొందించుకోవాలని రాష్ట్ర పతి సూచించారు. పంట వ్యర్థాలను సేంద్రియ ఎరువులుగా మార్చుకునే విధానం వ్యవసాయ రంగంలో అనుసరిచడం మంచిదని రాష్ట్రపతి సూచించారు.

## వోలిని నూతన స్ప్రే

**రావా ప్రతినిధి, హైదరాబాద్ :** సన్‌ఫార్మా రూపొందించిన వోలిని నొప్పి నివారణ నూతన స్ప్రేను టెన్నిస్ వరల్డ్ ఛాంపియన్ సానియామీర్జా ప్రారంభించారు. వోలిని 360 డిగ్రీల స్ప్రేను ప్రారంభిస్తూ , తాను నమ్మిన నొప్పి నివారిణి ఇదే అన్నారు. వోలిని 40 గ్రాముల ధర రూ.108, 60 గ్రాములు రూ.163,100 గ్రాములు రూ.218గా నిర్ణయించారు. వోలిని జెల్, స్ప్రే రెండు విభాగాల్లో దొరుకుతుందని ఆమె తెలిపారు. ప్రభావ పూరితంగా నొప్పిని తగ్గించడంలో మిగతా నివారుణులకంటె 60 శాతం ఎక్కువగా పనిచేస్తుందని సన్‌ఫార్మా అధ్యక్షుడు సుభోద్ మార్వా అన్నారు. ప్రపంచంలో సన్‌ఫార్మా జెనరిక్ మందులను తయారుచేయడంలో ఐదో స్థానంలో ఉందని, ఈ పరిశ్రమకు ఐదు ఖండాల్లో 50 తయారీ కేంద్రాలున్నాయన్నారు. నాలుగు అంతర్జాతీయ మార్కెట్లలో టాప్ 10 లో ఒకటిగా సన్‌ఫార్మా ఉందని సుబోధ్ తెలిపారు.

### ఖాళీ సంపాదకీయం

## నాగాలాండ్ పత్రికల వినూత్న నిరసన

**కోహిమ :** నాగాలాండ్‌లో ముద్రితమయ్యే ఐదు వార్తాపత్రికలు సంపాదకీయం ప్రచురించే చోటును ఖాళీగా ఉంచి తమ నిరసనను తెలిపాయి. పారా మిలటరీ ఫోర్సును రాష్ట్రంలోకి దించి పత్రికా స్వేచ్ఛను అణచివేస్తున్నందుకు నిరసనగా సంపాదకవర్గం ఈ చర్యను చేపట్టింది. పత్రికలు చేపట్టిన ఈ చర్యకు జర్నలిస్టులు , ప్రజలు తమ మద్దతును తెలిపారు. ఆంగ్ల పత్రికలు మారుంగ్ ఎక్స్‌ప్రెస్, ఎస్టర్న్ మిర్రర్, నాగాలాండ్ పేజ్, కాఫీ డైలీ స్థానిక పత్రికలు తిర్‌యిమియం సంపాదకీయం ప్రచురించే స్థలాన్ని ఖాళీగా వదిలేశాయి. అయితే నాగాలాండ్ పోస్ట్ మాత్రం అస్సాం రైఫిల్స్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సంపాదకీయాన్ని ప్రచురించింది. అస్సాం రైఫిల్స్ స్థానిక సంపాదక వర్గాలకు మిలిటెంట్ గ్రూపులకు చెందిన వార్తలు ప్రచురించవద్దంటూ అక్టోబర్ 24న జారీచేసిన హెచ్చరిక ఆదేశాలకు వ్యతిరేకంగా వారు ఈ చర్యను చేపట్టారు. నాగా స్టూడెంట్స్ ఫెడరేషన్ (కె) ను కేంద్ర హోంశాఖ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. వాటికి సంబంధించిన వార్తలను ప్రచురించడాన్ని చట్టవ్యతిరేకంగ పేర్కొంటూ 1957 చట్టంలో పొందుపరచింది. అస్సాం రైఫిల్స్ వారి విధులను నిర్వర్తించడానికి వచ్చాయని, మరీ ముఖ్యంగా శాంతిని పరిరక్షించడానికి వచ్చాయని నాగాలాండ్ ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. తెమ్‌జెన్ జమిర్ తెలిపారు. అయితే శాంతిని రూపొందించడంలో జర్నలిస్టులు అస్సాం రైఫిల్స్‌తో కలసి పనిచేస్తాయన్నారు. అస్సాం రైఫిల్స్ నిరంకుశ చర్యలను నాగా విద్యార్థుల ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది.

## మార్కెట్లో బాబారాందేవ్ నూడిల్స్

### 70 గ్రాముల ధర కేవలం రూ.15




**న్యూఢిల్లీ :** యోగా గురు బాబారాందేవ్ ప్రమోట్ చేసిన పతంజలి ఆయుర్వేదం పతంజలి నూడిల్స్‌ను ప్రవేశ పెట్టింది. ఆటా నూడుల్స్ 70 గ్రాముల ధర 15 రూపాయలుగా నిర్ణయించింది. మిగతా సంస్థలకన్నా తమ సంస్థ ఉత్పత్తి 10 తక్కువగా ఉందని బాబారాందేవ్ తెలిపారు. ఇతర సంస్థల్లా దీనిలో పామాయిల్ కలపకుండా రైస్‌బ్రాన్ ఆయిల్ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు రిలయన్స్ ఫ్రెష్, బిగ్ బజార్, డి-మార్ట్ వంటి రిటైల్ అవుట్‌లెట్స్‌తో పాటు పతంజలి బ్రాండ్ సొంత రిటైల్ స్టోర్స్ లో కూడా ఇవి లభిస్తాయన్నారు. డిసెంబరు నాటికి పదిలక్షల స్టోర్స్‌లో ఇవి అందుబాటులో ఉంటాయన్నారు. నూడుల్స్ ఉత్పత్తికోసం మధ్యప్రదేశ్ , ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో అయిదు తయారీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్లాంట్లలో పతంజలి ఆయుర్వేదకు చెందిన ఇతర ఉత్పత్తులు కూడా తయారవుతాయని ఆయన తెలపారు. తమ సంస్థకు చెందిన నెయ్యి, టూత్‌పేస్ట్ తదితర ఉత్పత్తులకు టీవీ ప్రకటనలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 5నెలల తరువాత ఇటీవలే అమ్మకాలు మొదలు పెట్టిన నెస్లే కంపెనీ మ్యాగీ నూడుల్స్‌తో పతంజలి పోటీపడుతుంది. పిల్లల ఉత్పత్తులు పిల్లలకు సంబంధించిన స్కిన్ కేర్ ఉత్పత్తులతో పాటు హెల్త్ సప్లిమెంట్స్ కూడా మార్కెట్లోకి తేనున్నట్లు బాబా రాందేవ్ వివరించారు. 'శిశుకేర్' పేరుతో వారు ఈ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తేనున్నారు. సౌందర్య పేరుతో మహిళా ఉత్పత్తులు , పవర్ వీటా ఉత్పత్తులు, పవర్ వీటా లో హెల్త్ సప్లిమెంట్స్ ప్రవేశ పెడున్నామన్నారు. అలాగే 'వస్త్రం' బ్రాండ్ కింద ఉత్పత్తులు ఉంటాయని బాబారాందేవ్ తెలిపారు. పతంజలి ఆయుర్వేదను స్టాక్ ఎక్స్చేంజ్‌లో నమోదు చేయమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2014-15లో కంపెనీ అమ్మకాల టర్నోవరు రూ. 2007 కోట్లని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 150 శాతం వృద్ధితో రూ. 5,000 కోట్ల టర్నో వర్ సాధించటం తమ లక్ష్యమన్నారు.

# భావోద్వేగాలను నియంత్రించుకోండి

## పురస్కారాలను తిప్పిపంపకండి

### రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ



**రావాప్రతినిధి, రాజధాని :** హేతువాదుల హత్య, భావ ప్రకటనా స్వేచ్ఛలపై జరుగుతున్న దాడులకు నిరసనగా రచయితలు, కళాకారులు తమ పురస్కారాలను తిప్పిపంపుతున్న విషయం తెలిసిందే.. బ్రిటన్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీకి ఈ క్రమంలో అక్కడి విలేకరుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ భావోద్వేగాలను నియంత్రించుకోండని రచయితలకు, హేతువాదులకు పిలుపునివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే రెండుసార్లు దేశ ప్రజలను సంయమనం పాటించాలని ఆయన కోరారు. అసహనంపై స్పందిస్తూ రచయితలు గౌరవ పురస్కారాలను తిప్పి పంపడంపై రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మేధావులు, రచయితలు, సమాజంలో జరుగుతున్న పరిణామాలతో కలత చెంది అవార్డులను వెనక్కి పంపడం సరికాదని, మరింత హుందాగా ప్రతిస్పందించాలని రాష్ట్రపతి కోరారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయా రంగాల్లో వారు చేసిన విశేష కృషికి, ప్రతిభకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతిష్టాత్మక అవార్డులు వారి విజయాలకు గుర్తులని, వాటికి విలువ నివ్వాలని ఆయన ఉద్బోధించారు. రచయితలు, చరిత్రకారులు, మేధావులు వాస్తవాలపై ఉద్వేగ పడకుండా చర్చల ద్వారా తమ వ్యతిరేకతను, తెలపాలని, రాష్ట్రపతి పిలుపు నిచ్చారు. భారతీయులుగా గర్వపడాలని, విలువలు, ఆదర్శాలు కల రాజ్యాంగం మనదని అన్నారు. అవసరమైనప్పుడు స్వయంగా మన తప్పులను సరిదిద్దుకునే సమర్థత కలిగి ఉన్నామన్నారు. జర్నలిస్టులకు జాతీయ అవార్డులను అందచేస్తున్న సందర్భంలో ప్రఖ్యాత కార్టూనిస్ట్ ఆర్‌కే లక్షణ్, రాజేందర్ పూరీలకు రాష్ట్రపతి నివాళులర్పించారు. భారత మొదటి ప్రధాని జవహంలాల్‌నెహ్రూను ప్రస్తావిస్తూ పని విషయంలో తనను మినహాయించ వద్దంటూ కార్టూనిస్టు వీ శంకర్‌ను కోరటాన్ని ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, దానిలో పత్రికా, భావ ప్రకటనా స్వేచ్ఛలు ఉన్నాయన్నారు. ప్రజాసామ్యంలో సవాళ్లు ఎదురవుతాయని, వాటిని కలసి కట్టుగా ఎదుర్కోవాలని ఆయన రచయిత, మేధావులు, కళాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార, ప్రసారాల సహాయమంత్రి రాజ్యవర్ధన్ రాథోడ్, ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ జస్టిస్ (రిటైర్డ్) సీకే ప్రసాద్ పాల్గొన్నారు.

### ప్రపంచ దేశాల్లో పెచ్చుమీరుతున్న

# ఐఎస్ ఉగ్రవాదం

**రావా ప్రత్యేక ప్రతినిధి :** విశ్వవిఖ్యాతి గాంచిన కవుల గాన మాధుర్యంతో పులకించిపోయిన పారిస్ మహానగరం ప్రస్తుతం కళా విహీనంగా మారడానికి పది రోజుల క్రితం ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) సృష్టించిన నరమేధమే కారణం. గత కొన్నేళ్ల వరకు ప్రపంచాన్ని ఆల్ ఖైదా గడగడలాడించేది. ఆల్‌ఖైదీ చీఫ్ ఒసమా బిన్ లాడెన్ కథ ముగియడంతో ఉగ్రవాదానికి స్వస్తి పలికినట్టేనని భావించిన ప్రపంచదేశాలకు చాపకింద నీరులా ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ సిరియా(ఐసీసీ) విజృభించడం అగ్ర దేశాలైన అమెరికా,రష్యా,బ్రిటన్ లో వణుకుతుండటం దారుణమైన పరిణామం. ఐసీస్ సృష్టించిన నరమేధంలో దాదాపు 128 మంది పారిస్ వాసులు మృత్యువాత పడ్డారు. దీంతో అంతర్జాతీయంగా ఐసీసీ పై దర్యాప్తు ముమ్మరం కావడం అందునా పారిస్ మహానగరంలో బాటాక్లాన్ సంగీత విభావరి జరుగుతున్న వేదిక వద్ద లభించిన ఓ వ్యక్తి వేలుతో దర్యాప్తు చేపట్టిన అంతర్జాతీయ దర్యాప్తు సంస్థ అతగాడు ఫ్రెంచి దేశస్థుడేనని గుర్తించడంతో పాటు జరిగిన నరమేధానికి పారిస్ నుంచి పథకం రచించడమే కాక బెల్జియం నుంచి కుట్రకు పాల్పడినట్టు తేలడంతో ప్రపంచ దేశాలే నివ్వెర పోతున్నాయి.ఓ వైపు పారిస్ లో జరిగిన నరమేదంపై ప్రపంచ దేశాలన్నీ సంఘీభావాన్ని తెలిపినా... కొన్ని నెలల క్రితం పారిస్ లోని ఓ రెస్టారెంట్‌లో జరిగిన ఉగ్రవాదుల కాల్పుల్లో సంఘటనను అంతర్జాతీయ దర్యాప్తు సంస్థ గుర్తిస్తుండటం ఓ కీలక పరిణామంగానే చెప్పుకోవాలి. అంతేకాక బాటాకాన్ వద్ద దొరికిన ఆధారం ప్రకారం...అతగాడు పారిస్ వాసిగా దర్యాప్తు సంస్థ గుర్తించడం చూస్తుంటే నరమేధానికి ముందు నుంచే పారిస్ లో ఐసీస్ ఉగ్రవాదులు పాతుకుపోయినట్టు తెలియడంతో అతి కీలకంగా విచారణ కొనసాగుతోంది.పుష్కర కాలం వరకు ప్రపంచాన్నే గడగడలాంచిన ఆల్‌ఖైదా... అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సంస్థపై విమానాలతో దాడులు సృష్టించడం, ఏడేళ్ల క్రితం భారత్ వాణిజ్య రాజధాని ముంబైలో ఉగ్రదాడులు వరకు వణుకు భయోత్పాతం సృష్టించింది. అయితే అప్పుడే ఆల్‌ఖైదా ఛీఫ్ లాడెన్ మృతిలో ఉగ్రవాద దాడులకు ముగిసినట్టేనని ప్రపంచదేశాలు భావించాయి కూడ. కాని సరిగ్గా మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టే ముందు కొద్ది నెలల నుంచి సిరియా దేశ స్థావరంగా ఐసీసీ వేలూనుకుంటున్న విషయం ప్రపంచదేశాలకు తెలియరాలేదు. తొలిసారిగా అమెరికాకు చెందిన ఓ జర్నలిస్టుని నిర్దాక్షిణ్యంగా తలనరికి సామాజిక మాధ్యమాలలో పెట్టడంతో ఒక్కసారిగా ఐసీస్ ఉనికి అగ్రదేశాలకు సైతం తెలియ వచ్చింది. దీంతో అప్పుడే అమెరికా అధ్యక్షుడు భారత్ లో జరిగిన దేశ రిపబ్లిక్ దినోత్సవానికి ముఖ్య అతిదిగా హాజరైన నందర్భంలో ఐసీసీ చర్యలను తిప్పికొడతామంటూ హెచ్చరికలు సైతం జారీ చేసారు. అప్పటి నుంచీ ఐసీస్ ప్రపంచాన్నే ముస్లిం సహితంగా సైతాన్ మారుస్తామని వస్తున్న ఆధునిక సామాజిక విప్లవంతో విరుచుకు పడింది. అగ్రదేశాలనేకాక అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాలపై తన పంజా విసరడంతో అప్రమత్త మయ్యాయి. ఆ తర్వాత పాకిస్థాన్ సైనిక స్థావరంపై ముష్కర మూకల దాడులతో ఉగ్రవాదానికి ఊతమిస్తుందన్న ఆపోహను మూటకట్టుకున్న పాక్ సైతం జరిగిన దాడితో బిత్తెరపోయింది. అమెరికా ఆ తర్వాత పాక్... కొద్దినెలల క్రితమే భారత్ లో జరిగిన దాడులతో ఐసీసీకు సంబంధం ఉందన్న విషయాలపై ప్రపంచ దేశాల ఇంటలెజెన్స్ విభాగాలు అప్ర మత్తమయ్యాయి. మరోవైపు పారిప్ నగరంలో జరిగిన నరమేధంపై ఇప్పటికే అంతర్గత,ఇంటలిజెన్స్ ఇచ్చిన నివేదికలతో ఫ్రాన్స్ దేశ కోరిక మేరకు ఈ నెల 20 న ఐరోపా సమాఖ్య న్యాయ శాఖ, అంతర్గత వ్యవహారాల శాఖల మంత్రులు అత్యవసర సమావేశాన్ని నిర్వహించబోతుండటంతో... తీసుకోబోతున్న నిర్ణయాలపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. అదీ జరిగిన నరమేధానికి బెల్జియం నుంచి కుట్ర పన్నినట్టు అంతర్జాతీయ దర్యాప్తు సంస్థ నిర్ధారించింది అందునా జరిగిన దారుణానికి కుట్ర పన్నిన వారిలో పారిస్ నగర వాసి ఉన్నట్టు తేలడంతో ఐసీసీ చాపకిందనీరులా ప్రపంచ దేశాలలో చర్యలకు పాల్పడుతున్నట్టు తెలుసుకున్న ఆయా దేశాలు దాని నిర్మూలనకు తలలు పట్టుకుంటున్నాయి.పారిస్‌కు చెందిన మొస్తీ వేలిముద్ర ఆధారంగా అతని కుటుంబ సభ్యులను విచారిస్తున్న దర్యాప్తు సంస్థ, ఐసీసీ మూలాలు ప్రపంచ దేశాల్లో ఏ విధంగా పాతుకుపోయాయో అన్నది.. తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఐసీస్ సమూల నిర్మూలనకు ప్రపంచ దేశాల ఐక్యత అవసరం**

ఫ్రాన్స్ దేశం పారిస్‌లో ఐసీస్ ఉగ్ర పంజాతో ప్రపంచ దేశాల్లో కదలిక వచ్చింది. గత వారమే బ్రిటన్‌లో భారత ప్రధాని మోడీ పర్యటించిన సందర్భంలో ఐసీసీ తెగబడటంతో అక్కడ నుంచి ఉగ్రవాదానికి ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలన్న పిలుపు మేరకు..స్వయంగా అగ్ర రాజ్యాలైన ఫ్రాన్స్, రష్యా, అమెరికా,జర్మనీ లాంటి దేశాలు ఐసీసీను మట్టు బెట్టేందుకు యుద్ధ విమానాలతో సన్నద్ధ మవుతున్నాయి. ఇప్పటికే సిరియాలో ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ సిరియా (ఐసీస్) స్థావరమైన రకాపై ఫ్రాన్స్ యుద్ధ విమానాలతో దాడులనుప్రారంభించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం, ఐసీసీ రూపంలో పెచ్చుమీరుతున్న తరుణంలో అగ్ర రాజ్యాలన్నీ ఒక్క త్రాటి ... రావడంతో ఐకృతకు నిదర్శనంగా వరిగణించవచ్చు. అంతేగాక గత ఏడాది నుంచి వరుసగా దాదాపు ఐదు విమాన ప్రమాదాలు జరిగి అందుకు గల కారణాలు అంతుబట్టకుండా ఉండ టంతో అగ్రరాజ్యాలే తలలు పట్టుకుంటున్నాయి. అయితే గత నెలలోనే రష్యా తాలూక విమానం 224 మందితో ఉన్న దాన్ని స్వయంగా ఐసీసీ కూల్చేసిందని తెలియ డంతో అగ్రరాజ్యాలన్నీ ఆ విధం గా దాన్ని నిర్మూలించేందుకు సన్నాహాలు ప్రారంభించాయి కూడ. ఎప్పుడైతే ప్రపంచ ఆర్థిక సంస్థపై ఆల్ ఖైదా విమానంతో దాడికి పాల్పడిందో అప్పుడే అగ్ర రాజ్యమైన అమెరికా ఉగ్రవా దాల ప్రణాళికలను తక్కువ గానే అంచనా వేసింది.. అయితే గత ఏడాది నుంచి రష్యా ,బ్రిటన్, బ్రెజిల్ విమానాలు ప్రమాదానికి గురి అయినప్పుడే అంతర్గతంగా విచారణ చేపట్టిన ఆయా దేశాలు...కొన్ని అనుమానాలను సైతం వ్యక్తం చేశాయి. అయితే గత నెలలో రష్యా విమానాన్ని ఐసీస్ కూల్చేసిందన్న సమాచారాన్ని ఆధారాలతో గుర్తించిన రష్యా, సిరియాలోని ఐసీసీ స్థావరం రకాపై విమానాలతో విరుచుకు పడటం నువ్వా నేనా అన్నట్టుగా సాగుతుండటం ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న అలజడి ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతోంది. అయితే రెండు రోజులు క్రితమే పారిస్‌పై జరిగిన దాడుల్లో ఐరోపా సమాఖ్య సమావేశమై ఐసీసీ నిర్మూలనకు కార్యచరణ రూపొందించింది కూడ. ప్రపంచ వ్యాప్తంగా అందివస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఐసీసీ సైతం తమకనుకూలంగా మలచుకుని ఏకంగా కాల్పులకు, ముమ్మర దాడులకు పాల్పడటం ప్రపంచాన్నే వణికిస్తోంది. తాము చేసిన అకృత్యాలను..యూ ట్యూబ్‌లలో అప్ లోడ్ చేసి మరీ సామాజిక మాద్యమాల ద్వారా సెకన్లలో ప్రపంచానికి తెలియచేయడం వెనక..ప్రతీ రంగంలో ఐసీసీ ఉగ్రవాదుల అనుచరులు ఉన్నట్టు ఇప్పుడిప్పుడే అగ్ర దేశాలు గుర్తిస్తున్నాయి. దీంతో అసలు ఐసీసీ పుట్టుక, దాని విస్తరణ, లక్ష్యం అన్న అంశాలపై అగ్ర రాజ్యాలైన రష్యా,ఫ్రాన్స్,అమెరికా లాంటి దేశాలు ఇప్పటికే దృష్టి సారించాయి కూడ. ప్రపం చ వ్యాప్తంగా జీహాదీ ... అంటూ






పేట్రేగిపోతున్న ఐసీసీ ఉగ్రవాదం అణిచి వేతకు అభివృద్ధి చెందిన దేశాలతో పాటు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సైతం తక్షణం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత మూడేళ్ల నుంచీ భారత్ లో ఐసీసీ లాంటి ఉగ్రవాద సంస్థలైన ఇండియన్ ముజాహదీన్, జైషే మహ్మమద్‌లు జరిపిన దాడులు అనేకం. అందుకు పాక్ ప్రేరిత ఐఎస్ఐ లాంటి సంస్థ కూడా పాలు పంచుకోవడంతో అప్పుడే అగ్రరాజ్యాలు వీటిపై దృష్టి పెట్టాయి. ఉగ్రవాద సంస్థలు భారత్ నే కాక ముస్లిమేతర దేశాలపై కన్నేసినట్టు పారిస్ నగరంపై జరిగిన భీకర దాడులే సాక్ష్యం. దీంతో ప్రపంచ మొత్తం జీహాదీల రాజ్యం కావాలన్నదే ఐసీసీల లక్ష్యంగా తెలుస్తున్నది. ఇంతవరకు జరిగిన దాడులను బట్టీ అగ్రరాజ్యాలు తమ దర్యాప్తులో ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి కూడా. ఇప్పుడు ఐసీసీ చేస్తున్న దాడులకు మతం అన్న పదం అంటుకుంటుందా.. .అన్న సందేహాలు ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఐసీసీ ఉగ్రదాడులపై అగ్రరాజ్యాలు అప్రమత్తమై ఐక్య పోరును ఇప్పటికే సాగిస్తున్న వేళ ఆ దాడుల నిర్మూలనకు ఏకంగా యుద్ధ విమానాలతో రష్యా, ఫ్రాన్స్ లాంటి దేశాలు రంగంలోకి దిగుతుండటంతో ఐసీసీ దాడులకు ప్రపంచమే వణికి పోతోందనటానికి నిదర్శనం. ఇప్పుడు సిరియాలో ఐసీసీ ఉనికి ఆ దేశ ఎన్నికలపైనే తీవ్ర ప్రభావం చూపుతోంది. కాగా సిరియాలో జరుగుతున్న అంశాన్ని కొన్ని దేశాలు తీవ్రంగా పరిగణిస్తుండటంతో ఐసీసీ నిర్మూలను రాజకీయ పార్టీలు సైతం కసరత్తు చేస్తుండటంతో మున్ముందు సిరియా లో మార్పు తప్పదేమో!.

### న్యూయార్క్ నెట్‌లో

## ఐసిస్ వార్తలు హల్‌చల్

**రావా ప్రత్యేక ప్రతినిధి :** ఫ్రాన్స్ దేశ రాజధాని పారిస్‌పై ఐసీసీస్ నరమేథం సృష్టించి 129 మంది ప్రాణాలను పొట్టునపెట్టుకున్న వైనాన్ని ప్రపంచదేశాలు మరిచి పోలేక పోతున్న తరుణంలోనే మరో బాంబు లాంటి వార్త న్యూయార్క్‌ను గడగడలాడిస్తోంది. మా తదుపరి లక్ష్యం న్యూయార్కేనని ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్, సిరియా స్పష్టం చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాలలో అలజడినే సృష్టిస్తున్నాయి. ఇప్పటికే సిరియాలోని ఐసీసీస్ స్థావరమైన రకపై రష్యా, ఫ్రాన్స్ యుద్ధవిమానాలతో దాడులు చేసిన విషయం విధితమే. వైమానిక దాడుల్లో 30 మంది ఐసీసీస్ ఉగ్రవాదులు మృతి చెందినట్లు అక్కడి వార్త పత్రికల్లో ప్రచురితమైంది. దీంతో ప్రతీకార చర్యలతో రగలిపోతున్న ఐసీసీస్ తమ తదుపరి లక్ష్యం న్యూయార్కేనని చెప్పడంతో ఆ ప్రభుత్వ అప్రమత్తమైంది. ఏడాది క్రితం ఐసీసీఎస్ దాడులు అమెరికాలో ఓ జర్నలిస్టుతో బాహ్య ప్రపంచానికి తెలియడంతో అప్పుడే ఉగ్రవాద దాడులపై అమెరికాతో సహా అన్ని అగ్రదేశాలు దృష్టి పెట్టాయి. ఆ తర్వాత పారిస్‌లోని ఓ హోటల్‌పై ఉగ్రమూకలు దాడులు చేయడంతో అప్రమత్తమయ్యారు కూడా. ఇప్పుడు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌పై ఐసీసీస్ క్షిపణులతో దాడులు చేయడం ప్రపంచాన్నే భయాందోళనకు గురి చేసింది. అందుకు అగ్రదేశాలైన అమెరికా, రష్యా, జపాన్, ఫ్రాన్స్ దేశాలు ప్రతీకార చర్యలుగా ఐసీసీఎస్ స్థావరంపై దాడులు ముమ్మరం చేశాయి. దీంతో ఐసీసీస్ తమ ప్రతీకార చర్య అంటూ తదుపరి లక్ష్యం న్యూయార్క్ పట్టణమేనని పేర్కొనడంతో ఒక్కొదేశం అప్పటికే అప్రమత్తమయ్యాయి. పారిస్ తహారలో ఐసీసీస్ దాడులు చేస్తాయా లేక న్యూయార్క్ పట్టణవాలనే లోబరుచుకుని అక్కడి వారితోనే ధ్వంసం చేసే కుట్రకు దిగుతోందా ఈ తహార విచారణలతోనే న్యూయార్క్ అప్రమత్తమవుతోంది. ఎందుకంటే పారిస్‌లో జరిగిన నరమేథంలో ఆ నగరానికి చెందిన వ్యక్తే ఆత్మహుతిదళ సభ్యుడిగా మృతి చెందిన తర్వాత కాని దర్యాప్తు సంస్థలకు తెలియలేదు. ఆ విధంగానే న్యూయార్క్ పట్టణంలో గత కొంత కాలంగా వలస వస్తున్న పౌరులపై ప్రభుత్వం దృష్టిసారించింది. మరోవైపు న్యూయార్క్ పట్టణమంతా భద్రత బలగాలు, పోలీసుల, దేగ కళ్లతో సోధాలు చేస్తోంది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు జాన్సన్ గుడ్‌బై



పెర్త్ (ఆస్ట్రేలియా) : ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ జాన్సన్ మంగళవారం (నవంబరు 17న) అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్లుగా విశేషంగా రాణించిన డెన్నిస్ లిల్లీ, గ్లెన్ మెక్‌గ్రాత్, బ్రెట్‌లీల పేస్ వారసత్వాన్ని దాదాపు దశాబ్దం పాటు నిలబెట్టిన ఘనత మిచెల్ జాన్సన్‌దే. 34 ఏళ్ల జాన్సన్ కొంత కాలంగా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోతున్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ తొలి టెస్ట్ మ్యాచ్‌లో జాన్సన్ నాలుగు వికెట్లు మాత్రమే తీశాడు. ఈ నేపథ్యంలో తొలి ఇన్నింగ్స్ అనంతరం రిటైర్మెంట్ నిర్ణయం తీసుకున్నాడు. మంగళవారం తన చివరి టెస్ట్ ఇన్నింగ్స్‌లో మిచెల్ చక్కటి ప్రదర్శన ఇచ్చాడు. ఆరు ఓవర్లలో 20 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. తన చివరి టెస్ట్‌లో అతడు బ్రెట్‌లీ (310 వికెట్ల)ని అధిగమించాడు. జాన్సన్ అత్యుత్తమ ఇన్నింగ్స్ ప్రదర్శన 8-61, టెస్ట్ మ్యాచ్‌ల్లో అత్యుత్తమం 12-127. అలాగే 159 వన్డేలు ఆడి 239 వికెట్లు, 30 టీ 20 మ్యాచ్‌లు ఆడి 38 వికెట్లు తీశాడు. తన ప్రయాణం అద్భుతంగా సాగిందని, ఏ ప్రయాణమైనా ఎక్కడో ఒక చోట ఆగక తప్పదని జాన్సన్ తెలిపాడు. తనకు ఇష్టమైన పెర్త్ మైదానంలో కెరీర్‌ను ముగించడం ఆనందాన్ని ఇస్తోందన్నాడు. మెక్‌గ్రాత్ నిష్క్రమణ తర్వాత, బ్రెట్‌లీ ప్రభ కోల్పోయిన సమయంలో ఆస్ట్రేలియా బౌలింగ్ దళాన్ని నడిపించే సారథి కోసం మేనేజ్‌మెంట్ ఎదురుచూస్తున్న సమయంలో జాన్సన్ ఆ బాధ్యత స్వీకరించాడు. బ్యాట్స్‌మన్‌పై నిరంతరం దాడి చేయడం, అతడి ప్రత్యేకత. బౌలింగ్‌లోనే కాక, మాటల్లోనూ జాన్సన్‌కు దూకుడెక్కువే. సహజసిద్ధమైన మాటల దాడిని ఆయుధంగా చేసుకుని బ్యాట్స్‌మన్‌ను కవ్విస్తూ పదునైన బౌన్సర్లు వేయడం జాన్సన్‌కే సాధ్యమైంది.

## కోట్లా మైదానంలోనే నాలుగో టెస్ట్

ఢిల్లీ : భారత-దక్షిణాఫ్రికా జట్ల మధ్య నాలుగో టెస్టును ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా మైదానంలో నిర్వహించడానికి మార్గమం సుగమమైంది. మ్యాచ్ నిర్వహణకు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు, దక్షిణ ఢిల్లీ మహానగర పాలక సంస్థ(ఎస్‌డీఎంసీ)ను ఆదేశించింది. డిసెంబరు 3న ఆరంభమయ్యే మ్యాచ్‌ను పర్యవేక్షించేందుకు కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ముకుల్ ముద్గల్‌ను పర్యవేక్షకునిగా నియమించింది. కోట్లా స్టేడియంకు సంబంధించి ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) వినోదపన్ను చెల్లించకుండా అక్రమాలకు పాల్పడినట్లు నిర్ణయానికి వచ్చిన కేజ్రీవాల్ సర్కారు మ్యాచ్‌కు అనుమతి నిరాకరించింది. ఎస్‌డీఎంసీకి బకాయిలు చెల్లించకపోవడంతో సంస్థ మ్యాచ్ నిర్వహణకు అనుమతి నిరాకరించింది. దీంతో డీడీసీఏ కోర్టును ఆశ్రయించగా ఈ మేరకు తీర్పునిచ్చింది. రెండు వారాల్లోగా నగరపాలక సంస్థకు రూ.లక్షల ఆస్తి పన్నును చెల్లించాల్సిందిగా కోర్టు ఆదేశించింది.

## క్రిషి ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి యువజనోత్సవాలు

రావా ప్రతినిధి, విజయవాడ : రాష్ట్ర యువజన సంక్షేమ శాఖ నేతృత్వంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజనల్ హెడ్ క్వార్ట ర్స్‌లో 2015వ సంవత్సరం యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ పోటీలు జరుగుతాయి. నూజివీడు, మచిలీపట్టణం, గుడివాడ, విజయవాడలో పోటీలు జరుగుతాయని ఆయన చెప్పారు. 20వ తేదీన నూజివీడులోను, 23న మచిలీపట్టణంలోనూ, 27న గుడివాడలోనూ, డిసెంబరు 2న విజయవాడలోనూ జరుగుతాయని తెలిపారు. పూర్తి వివరాలకు విజయవాడలోని క్రిషి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## శారీరక వికలాంగులకు మోటరు సైకిల్ కొనుగోలుకు రుణాలు

**రావా ప్రతినిధి, గుంటూరు :** శారీరక వికలాంగులకు మోటరు సైకిల్ కొనుగోలు నిమిత్తం బ్యాంకులోను మొత్తములో 50 శాతం, లేదా రు.30,000 మిచంకుండా సబ్సిడి కింద రుణాలు మంజూరు చేయనున్నట్లు గుంటూరు జిల్లా వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. అచ్యుతరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అయితే రుణాలు పొందగోరు అభ్యర్థులకు కొన్ని నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసిస్తూ ప్రస్తుతం ప్రొఫెషనల్ కోర్సులు, పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న శారీరక వికలాంగులు మాత్రమే అర్హులు అని ఆయన పేర్కొన్నారు. జిల్లా మెడికల్ బోర్డు వారి నుంచి అంగవైకల్య ధృవీకరణ పత్రము పొంది ఉండవలెను. ఎక్కువ అంగవైకల్య శాతమున్న శారీరక వికలాంగులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. రెండు చేతులు అంగవైకల్యం లేని, వాహనం నడపగల వారు మాత్రమే అర్హులని చెప్పారు. రుణం పొందగోరు అభ్యర్థుల వయస్సు 18-35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న శారీరక వికలాంగులు మాత్రమే దీనికి అర్హులన్నారు. లోను మంజూరు కావాలంటే సంవత్సర ఆదాయం రు.1,00,000 ఉండాలని తెలిపారు. బ్యాంకు కన్సెంట్ లెటర్‌ను అభ్యర్థుల దరఖాస్తుకు జతపర్చాలని పేర్కొన్నారు. లోను కోరు అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. మరిన్ని వివరాలకు సహాయ సంచాలకులు, వికలాంగుల సంక్షేమ వాఖ, బృందావన్ గార్డెన్స్, 4వ లైను, గుంటూరులో సంప్రదించాలని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ మెట్రిక్ అభ్యర్థులకు ఉపకార వేతనాలు

**రావా ప్రతినిధి, గుంటూరు :** 2015-2016 విద్యా సంవత్సరానికి గాను మెట్రిక్ అనంతర విద్యకు ఉపకార వేతనాలు పొందాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు గడవును నవంబరు 25 వరకు పొడిగించినట్లు సంయుక్త సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. సంబంధిత కళాశాలల ద్వారా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి దరఖాస్తులు పంపవచ్చునని తెలిపారు.

## చిన్నారిని మింగిన పాఠశాల లిఫ్ట్

**రావా ప్రతినిధి, హైదరాబాద్ :** రాజధాని హైదరాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉన్న లిఫ్ట్ నాలుగేళ్ల చిన్నారి ప్రాణాన్ని బలి తీసుకున్న ఘటన ఇటీవల దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగింది. నగరానికి చెందిన నాలుగేళ్ల ఫాతిమా దిల్‌సుఖ్‌నగర్ శ్రీచైతన్య టెక్నో కిడ్స్ పాఠశాలలో చదువుతోంది. ఉదయాన్నే పాఠశాలని స్కూల్ డ్రెస్‌తో ముస్తాబై ప్రాంగణానికి చేరుకున్న చిన్నారి ఫాతిమాను ఆయా తోడుకుని క్లాస్‌రూమ్‌కు తీసుకునే యత్నం చేసింది. ఫాతిమాతో పాటు మరికొంత మంది పిల్లలు ఉషారుగా కేరింతలు కోడుతూ తరగతులకు వెళ్లేందుకు స్కూల్‌లో ఉన్న లిఫ్ట్‌ను ఆశ్రయించారు. అప్పటికే లిఫ్ట్ పైకి వెళ్లడంతో ఒక్క ఉదిటిన లిఫ్ట్ లోకి ఎక్కబోయిన చిన్నారి ఫాతిమా తల లిఫ్ట్‌లో ఇరుపడడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. వెంటనే అక్కడే ఉన్న ఆయా ఆందోళన చెంది పాఠశాల యాజమాన్యానికి చెప్పింది. అంతలోనే చిన్నారని విషాద వార్త విన్న ఇతర పిల్లల తల్లి దండ్రులు పాఠశాల యాజమాన్య తీరును దుయ్యబట్టారు. ఒక్క యూకేజి విద్యార్థికి ఏడాది పొడవున 25 వేలు చెల్లించి పాఠశాలకు పంపిస్తే యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి కారణంగా విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన కొద్ది రోజుల నుంచి భాగ్యనగరంలో పలు కారణాలతో అభంశుభం తెలియని చిన్నారుల వైఖరితో కన్నవారికి కంటతడి పెట్టిస్తున్నారు. తాజాగా దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఫాతిమాను మృత్యురూపంలో లిఫ్ట్ కబలించడంతో కన్నవారికి శోకమే మిగిలింది. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని చిన్నారి బంధువులు స్కూల్ ముందే ఆందోళన నిర్వహించారు.

# ఆసీస్, న్యూజిలాండ్ మధ్య రెండో టెస్టు డ్రా



పెర్త్ (ఆస్ట్రేలియా) : ఆసీస్-న్యూజిలాండ్ మధ్య సాగిన రెండో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా ఇప్పటికే ఒక మ్యాచ్ గెలిచి 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్ల నష్టానికి 559 పరుగులు చేసి డిక్లేర్‌చేసింది. అనంతరం న్యూజిలాండ్ జట్టు 624 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడి 7 వికెట్ల నష్టానికి 385 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. దీంతో 321 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కివీస్ రెండు వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. చివరి టెస్ట్ ఆడుతున్న మిచెల్ జాన్సన్ 20 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడంతో కివీస్ 44 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ స్థితిలో విలియమ్సన్ (32 నాటౌట్), రాస్ టేలర్ (36 నాటౌట్) జట్టును ఆదుకుని మ్యాచ్‌ని డ్రాగా ముగించారు. ఈ నెల 27న అడిలైడ్‌లో మూడో టెస్ట్ ప్రారంభం కానుంది.



## రవీంద్ర జడేజాకు ఐసీసీ టెస్ట్ బౌలింగ్‌లో 13వ ర్యాంకు

***దుబాయ్ :*** భారత స్పిన్నర్ రవీంద్ర జడేజా ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్‌లో తన స్థానాన్ని మెరుగుపరుచుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస లో అద్భుతంగా రాణిస్తున్న జడేజా ర్యాంకింగ్స్‌లో అమాంతం 8 స్థానాలు ఎగబాకి 13 ర్యాంకు సాధించాడు. అశ్విన్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. డేల్ స్టెయిన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బ్యాటింగ్‌లో భారత్‌కు చెందిన మురళీ విజయ్ అత్యుత్తమంగా 12వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఏబీ డివలియర్స్ అగ్రస్థానంలో ఉన్నాడు. పుజారా 13వ స్థానంలో విరాట్ కోహ్లీ 17 స్థానంలో ఉన్నాడు. ఆల్ రౌండర్లలో షకిల్ ఆల్ హసన్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, అశ్విన్ రెండో స్థానంలో ఉన్నాడు.

## నీళ్లు చల్లిన వరుణుడు
## భారత్, దక్షిణాఫ్రికాల మధ్య రెండో టెస్టు డ్రా

బెంగళూరు : టీమిండియా-ఆస్ట్రేలియాల మధ్య సాగిన రెండో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. వరుణుడు కరుణించకపోవడంతో ఫలితం తేలకుండానే మ్యాచ్ ఆగిపోయింది. మ్యాచ్‌లో తొలిరోజు శనివారం మాత్రమే ఆటకు వాతావరణం అనుకూలించింది. తరువాత బుధవారం వరకు వరుసగా నాలుగు రోజులు మ్యాచ్ కొనసాగించ



డానికి ఏమాత్రం వాతావరణం అనుకూలించలేదు. దీంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేశారు. తొలుత టాస్ గెలిచిన భారత్ ప్రత్యర్థి దక్షిణాఫ్రికా జట్టును బ్యాటింగ్ చేయాల్సిందిగా కోరింది. భారత స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్ (4-70), రవీంద్ర జడేజా (4-50) రాణించడంతో దక్షిణాఫ్రికా 214 పరుగులకే కుప్పకూలింది. ఏబీ డివిలియర్స్ అత్యధికంగా 85 పరుగులు సాధించాడు. ఇది అతనికి వందో టెస్ట్ కావడం విశేషం. అనంతరం బ్యాగింగ్ ఆరంభించిన భారత్ ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 80 పరుగులు చేసింది. శిఖర్ ధావన్ (45), మురళీ విజయ్ (28) అజేయంగా నిలిచారు. తరువాత రోజు నుంచి వరుసగా నాలుగు రోజుల పాటు వర్షం కొనసాగింది. వరుసగా నాలుగు రోజుల మ్యాచ్ సాగకుండా మ్యాచ్ రద్దవడం భారత్‌కు ఇదే తొలి అనుభవం. నాలుగు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే భారత్ మొదటి టెస్ట్‌ను గెలుచుకుంది. మూడో టెస్టు ఈ నెల 25న నాగపూర్‌లో ప్రారంభం కానుంది.

## పూనేపై ఢిల్లీ డైనమోస్ ఘన విజయం

న్యూఢిల్లీ: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) రెండో సీజన్‌లో వరుసగా మూడు 'డ్రా'ల అనంతరం ఢిల్లీ డైనమోస్ ఎఫ్‌సీ ఘనవిజయం సాధించింది. గురువారం ఎఫ్‌సీ పూనే సిటీతో జరిగిన మ్యాచ్‌లో 3-1 తేడాతో నెగ్గింది. దీంతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరింది. ఢిల్లీ తరఫున నబీ (35వ నిమిషంలో), ఎడతోడికా (40), రీసే (87) గోల్స్ సాధించారు. పూనే నుంచి ఇంజ్యూరీ సమయం (90)లో ముటు ఏకైక గోల్ సాధించాడు.



## సెక్సీయెస్ట్ మ్యాన్ అలైవ్.. డేవిడ్ బెక్‌హామ్

లాస్‌ఏంజిల్స్ : బ్రిటిష్ సాకర్ లెజెండ్ డేవిడ్ బెక్‌హామ్ మరో ఘనత సొంతం చేసుకున్నారు. ఆన్ ఫీల్డ్‌లోనూ ఆఫ్ ఫీల్డ్‌లోనూ అంతర్జాతీయ సెలబ్రిటీగా పేరొందిన ఆయనను పీపుల్ మ్యాగజీన్ ప్రపంచంలోనే జీవించి ఉన్న వ్యక్తుల్లో సుకుమారుడిగా (సెక్సీయెస్ట్ మ్యాన్ అలైవ్) ఎంపిక చేసింది. మ్యాగజీన్ 30వ వార్షికోత్సవ వేడుకల్లో ఈ టైటిల్‌ను అందుకున్న 40 ఏళ్ల బెక్‌హామ్ మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు, ఎంతో సంతోషంగా స్వీకరిస్తున్నట్లు తెలిపాడు. రిటైర్డ్ ఫుట్‌బాల్ ఆటగాడైన డేవిడ్ బెక్‌హామ్ సతీమణి విక్టోరియా బెక్‌హామ్ ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్. దీంతో ఆయన అందంగా కనిపించేందుకు ఆమె ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. సహజంగా అందగాడు, ప్రముఖ ఆటగాడు అయిన బెక్‌హామ్ పెప్సీ, ఆడిదాస్ వంటి ప్రముఖ వాణిజ్య ప్రకటనల్లో నటించాడు. జార్జియో ఆర్మానీ అండర్‌వేర్‌లకు మోడల్‌గా వ్యవహరించాడు. నలుగురు పిల్లలకు తండ్రి అయిన బెక్‌హామ్ పీపుల్ మ్యాగజీన్‌తో మాట్లాడుతూ.. తను అందంగా, ఆకర్షణీయంగా, సెక్సీ పర్సన్‌గా ఉంటానని ఎప్పుడూ అనుకోలేదని తెలిపాడు. 41 ఏళ్ల తన భార్య విక్టోరియా మద్దతుతోనే ఈ టైటిల్ లభించిందని అభినందనగా చెప్పాడు.



## త్రివిష్టక దేశంతో భారత్ చర్చలు
# భవిష్యత్‌కు నాంది

**రావా ప్రత్యేక ప్రతినిధి :** త్రివిష్టకం..భారత్ కు చేరువలో చైనా దేశంలో ఉన్న సుప్రసిద్ధమైన ప్రఖ్యాత పుణ్య స్థలం. భారతీయ పురాణాల ఆధారంగా గ్రంధాల్లో గుర్తించబడిన పవిత్ర క్షేత్రం. ఇలా పొరుగు దేశాల్లో ఉన్న ఒక్కో స్థలం భారత్‌కు చెందినదే. అయితే 61 ఏళ్ల స్వాతంత్ర్య పాలనకు ముందు జరిగిన విదేశీయుల పాలనతో భారత్ ముక్కలైన వేరే దేశాలుగా ఏర్పడటంతో ఇక్కడున్న ఒక్కో ప్రదేశమూ ఆయా దేశాల్లో కేంద్రీకృతం కావడం భారతీయుల దౌర్భాగ్యమనే చెప్పాలి. అయితే కేంద్రంలో రెండోసారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోడీ సారధ్యంలో ఖండ భారత్‌ను అఖండ భారత్‌గా తీర్చిదిద్దే చర్యలకు ఉపక్రమిస్తున్నారటానికి చైనాకు చెందిన 26 మంద్రి రక్షణ ప్రతినిధి బృందం భారత్‌లో పర్యటించడమే. గత కొన్నేళ్ల నుంచి ఈ విధంగా చైనా రక్షణ బృందం పర్యటించడం ఇదే ప్రధమం కావడంతో సరిహద్దు దేశం అయిన చైనాతో స్నేహ సంబంధ వాతావారణం చోటు చేసుకుంటుందనే చెప్పాలి. పొరుగు దేశమైన చైనాలో అత్యంత శక్తి వంతమైన సెంట్రల్ మిలటరీ కమిషన్, భారత్ రక్షణ మంత్రిత్వ శాఖతో సమావేశమై..సరిహద్దు అంశాలను ప్రస్తావించడమే కాక వాస్తవాధీన రేఖ(ఎల్‌ఓసీ) వెంబడి శాంతికి అటు భారత్, ఇటు చైనాలు.. అంగీకరించడం ఇరు దేశాల మధ్య చెలిమి పరిస్థితులు మెరుగవుతున్నాయి. భారత్‌లో 26 మంది చైనా సెంట్రల్ మిలటరీ కమిషన్ బృందం పర్యటించి.. భారత రక్షణ మంత్రి పారికర్‌తో సమావేశమై... ప్రస్తుతం వాస్తవాధీన రేఖ వద్ద నున్న సమస్యలను పరిష్కరించి తద్వారా ఇరుదేశాల మధ్య శాంతిని నెలకొల్పాలని నిర్ణయానికి రావడం శుభపరిణామనే చెప్పాలి. వాస్తవానికి ఈ రకంగా మరో పొరుగు దేశమైన పాక్‌తో భారత్ చర్చించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. గత కొద్ది నెలలుగా ఎల్‌ఓసీ మీదుగా భారత్ భూభాగంలోకి చోరబడుతున్న ఉగ్రవాదులను ఎప్పటికప్పుడు దేశ రక్షణ బలగాలు మట్టుపెడుతునే ఉన్నా...పాక్ ప్రేరిపిత ఉగ్రవాద సంస్థలు వివరాలను ఇంటలిజెన్స్ వర్గాలు గత కొన్నేళ్ల నుంచి గుర్తించి చెబుతునే ఉన్నాయి. ఇటువంటి నేపథ్యంలో పాక్ పక్క దేశం.. భారత్‌కు మరో పొరుగుదేశమైన చైనాతో శాశ్వత సంబంధాలు పెంపొందించుకునే రీతిలో భారత్ ప్రభుత్వం చర్యలు చేపడుతోందనటానికి ఆ దేశ సెంట్రల్ మిలటరీ కమిషన్ ఉపాధ్య క్షుడు జనరల్ ఫాన్ ఛంగ్ లాంగ్, దేశ రక్షణ మంత్రి పారి కర్‌తో సమావేశం కావడమే ఉదాహరణ. మరీ ముఖ్యంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ఇరు దేశాల సరిహ ద్దు ప్రాంతంలో శాంతిని నెలకొల్పాలని నిర్ణయించడం వెనుక... భవిష్యత్ ప్రణాళిక రూపం దాల్చుతోంది. ఇప్పటికే పాక్ కన్నా చైనాతో భారత్‌కున్న సత్సంబంధాలు చరిత్రలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి. భారత పురాణ గ్రంథాల్లోనూ, వేదాల్లోనూ ఇప్పుడున్న పాక్, చైనా దేశాలలో ఉన్న పేర్లను ప్రస్తావిస్తూ కొన్ని పదాల ఉండటం కొన్నేళ్ల నుంచి తెలిసిన చరిత్రే. అయితే విదేశాల్లో మన పురాణాలకు చెందిన పేర్లు ఉండటమేంటన్న ప్రశ్నలు ఇప్పటికి ప్రతీ ఒక్కరి మదిలో మెదులుతునే ఉన్నాయి. చైనాలో ఉన్న త్రివిష్టకం అయినా అఫ్ఘనిస్థాన్‌లోని తక్షశిల అయినా పాక్‌లో ఉన్న కరాచీ అయినా ఇవన్నీ భారత దేశ విభజన జరగక ముందు అఖండ భారత్‌లో ఉన్న ప్రాంతాలే. ప్రస్తుతం నెలకొన్న సామాజిక, రాజకీయ బౌగోళిక పరిస్థితుల దృష్ట్యా భారత్ దేశ పురాణ చరిత్ర నేటి దేశ ప్రజానీకానికి తెలియక పోవడం నిజంగా బాధాకారమే. దేశాన్ని ఏలిన గత పాలకుల పుణ్యమా...గత చరిత్రను విస్మరించిన కారణంగా భారత దేశపు పూర్వ చరిత్ర నేటి ఆధునిక దేశ ప్రజానీకానికి తెలియదనే చెప్పాలి. దేశ ప్రజలు మరో సారి బీజేపీకి కేంద్రంలో అధికారం కట్టబెట్టడంతో ప్రధానిగా మోడీ ఉంటూ ప్రభుత్వాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుతున్నారు. ఆ పనిలో భాగంగా సహచర మంత్రులంతా ఒక్కో అడుగు వేస్తూ భారత కీర్తి ప్రతిష్టలను మరింతగా ఇనుమడింప చేస్తున్నారు. సరిహద్దు దేశ మైన చైనా సెంట్రల్ మిలటరీ కమిషన్ బృందం భారత్‌లో పర్యటించడమే అందుకు నిదర్శనం. మరీ ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉగ్రవాదాన్ని అంతమొం దించేందుకు ఇరు దేశాలు ఉమ్మడి పోరుకు సిద్దమవాలని చైనా, భారత్‌లు అంగీకరించడం కమీషన్ ఉపాధ్యక్షుడు, రక్షణ మంత్రిల మధ్య జరిగిన చర్చల ఫలప్రదం అయ్యాయనే చెప్పాలి. రెండు రోజుల క్రితమే పారిస్‌పై ఐసీసీ పంజా విసిరిన నేపథ్యంలో భారత్,చైనాలు తొలుత సరిహద్దుల్లో శాంతి సంబంధాలకు అంగీకారం కుదుర్చుకోవడం... పొరుగుదేశాలైన చైనా, పాక్‌లతో భారత్‌కు ఎలాంటి వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటోందటానికి ఈ లాంటి చర్చలు ఫలప్రదం ఇస్తామయనటంతో ఎటువంటి సందేహం లేదు.



చైనా అధ్యక్షునితో సంప్రదింపులు జరిపిన అనంతరం బీజింగ్‌లోని చైనా ప్రధానమంత్రిని కలిసిన ప్రధాన మంత్రి మోడీ



# వివాహ శుభాకాంక్షలు

దంటు నాగార్జునశర్మ, లక్ష్మీ సుగుణ దంపతుల కుమారుడు

**చి॥ శశాంక్‌కు**

**చి.ల.సౌ.॥ సాయి సరస్వతి**

ఈ నెల 22వ తేదీ రాత్రి 9.00 గంటలకు

హైదరాబాద్‌లోని నాచారంలో, శాయి గార్డెన్స్‌హాల్ -1లో ఒక్కటవుతున్న క్షణాన వారికి మా శుభాకాంక్షలు.

బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు.



నాగార్జునశర్మ, లక్ష్మీ సుగుణ


రాజధాని సినిమా

## శేఖర్ కమ్ముల 'తను నేను'



శేఖర్ కమ్ముల ఆనంద్ సినిమాలో హీరోయిన్ కమలినీ ముఖర్జీ పక్కన ఆమె ఫ్రెండ్ రోల్ చేసిన హస్కీ వాయిస్ లేడీ సత్య కృష్ణ.. ఇప్పుడు రవి బాబుకు జంటగా నటిస్తోంది. ఈ నెల 27న రిలీజ్ కానున్న తను నేను మూవీలో.. వీళ్లిద్దరి కేరక్టర్లను పరిచయం చేస్తూ ప్రోమోలు రిలీజ్ చేసింది యూనిట్. కూతురుని అమెరికా పంపించడమే లక్ష్యంగా పెట్టుకున్న హీరోయిన్ తండ్రి సర్వేశ్వరరావు పాత్రలో రవిబాబు ఇరగదీసేశాడు. హీరోయిన్ తల్లిగా కంటే - శాడిస్ట్ భర్త టార్చర్‌ని మనసులోనే తిట్టుకుంటూ ఉండే భార్య పాత్ర సత్యకృష్ణది. వీళ్ల మధ్య డైలాగ్స్ కూడా భలే ఫన్నీగా కుదిరాయి. 'మొగుడిని ముక్కలుగా నరికి రైల్వే స్టేషన్‌లో వదిలారట.. వీడిని ఎయిర్‌పోర్ట్‌లో వదలాలి' అని భవాని పాత్రధారి సత్యకృష్ణ అనుకుంటుంది. దీన్ని పసిగట్టిన రవిబాబు 'పేపర్ నేనూ చదివాను నన్ను నరకలేవు ఎందుకంటే నాది థిక్ స్కిన్' అంటాడు. ఇలా భార్య మనస్సులో అనుకున్నవి కూడా కనిపెట్టేస్తాడు సర్వేశ్వరరావు. మొత్తానికి ఈ సినిమాతో హస్కీ వాయిస్ సత్య కృష్ణకు భారీ బ్రేక్ వస్తుందని అందరూ అనుకుం టున్నారు. ఇప్పటివరకు కేవలం గుంపులో గోవిందం రోల్స్‌లో ఎక్కువగా కనిపించిన ఈమె.. ఇక నుంచి అథర్ బ్యాకెడ్ రోల్స్‌లో మెరుస్తుందేమో.

తను నేనులో సంతోష్ శోభన్ హీరోగా పరిచయం అవవుతుండగా, అవికా గోర్ హీరోయిన్‌గా నటిస్తోంది. రామ్ మోహన్ డైరెక్టర్ కాగా.. సురేష్ బాబు ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ట్రైలర్ - టీజర్ ప్రామిసింగ్ ఉండడం తోపాటు.. భిన్నంగా కనిపిస్తుండడంతో.. తను నేనుపై ఇండస్ట్రీలో మంచి అంచనాలే ఉన్నాయి. సురేష్ మూవీస్ ఎంట్రీతో ఈ ఎక్స్ పెక్టేషన్స్ ఇంకా పెరిగాయి.

## కమల్ తీరే ...వేరు

కమల్ కేవలం మాటల వరకే కాదు.. చేతల విషయంలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటూ ఉంటారు. తనకు కుల - మత భేదాలు లేవన్న విషయాన్ని సర్టిఫికెట్‌లలో కూడా చూపించడం కమల్‌కే చెల్లింది. తన కూతుళ్లిద్దరి బర్త్ సర్టిఫికెట్లు చూస్తే ఆ సంగతి మనకు అర్థమవుతుంది. ఇటీవల ఖుష్బూ నిర్వహించే ఓ టీవీ షోలో శ్రుతి హాసన్ ఈ విషయాన్ని వెల్లడించింది. శ్రుతి బర్త్ సర్టిఫికెట్‌లో రెలిజియన్ - క్యాస్ట్ అనే కాలమ్స్ ఖాళీగా వదిలేశారట కమల్. అధికారులు ఈ కాలమ్స్ ఫిల్ చేయాల్సిందే అని చెప్పినా వినలేదట ఆయన. తాను హిందువా - క్రిస్టియనా - ముస్లిమా అని అడిగితే.. ఇండియన్ అని చెప్పమని తన తండ్రి తనకు చెప్పారని.. తాను అన్ని మతాల దేవుళ్లనూ ప్రార్థిస్తానని ఈ షోలో వెల్లడించింది శ్రుతి.





## నిహారిక కోసం మెగా బ్లెస్సింగ్ ఎక్కడ?

ఇదే విషయాన్ని యునిట్ సభ్యులను ప్రశ్నిస్తే.. ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ చెప్పారు. ఒకవేళ ఇప్పుడు ఇలా ముహూర్తం ఫంక్షన్ కే మెగా బ్యాచ్ అందరినీ ఇన్వయిట్ చేసేస్తే.. రేపు ఆడియో లాంచ్‌కు ఎలా? అందుకే అందరినీ ఆడియో లాంచ్ రోజున పిలిచి హీరోయిన్‌ను బ్లెస్ చేయమని చెబుదాం అంటూ ఈ సినిమా మేకర్లు మెగా బ్రదర్ నాగబాబును కన్విన్స్ చేశారట. నిజానికి మెగా హీరోలందరూ ఏదో ఒక పనితో బిజీగా ఉన్నా.. మెగాస్టార్ ఎలాగో ఖాళీగానే ఉన్నారు కాబట్టి.. మీరు డేట్ చెప్పండి నేను ఎప్పుడైనా వెంటనే వచ్చేస్తే అంటూ ఈ సినిమా టీమ్‌కు చిరు కూడా మాటిచ్చారట. సో.. మెగా బ్లెస్సింగ్స్ ఇవ్వలేదు అంటూ వస్తున్న వార్తలను నమ్మొద్దని నిర్మాత మధుర శ్రీధర్ అండ్ కో చెబుతున్నారు.

### టాలీవుడ్ హీరోయిన్స్

## రెమ్యునరేషన్ లిస్ట్..

వరుసగా టాప్-10 హీరోయిన్స్ జాబితాలో

అనుష్క రూ. 3.5కోట్లు,

సమంత రూ. 1.5కోట్లు,

కాజల్ అగర్వాల్ కోటి,

తమన్నా కోటి, నయనతార కోటి,

శ్రుతిహాసన్ కోటి ,

రకుల్ ప్రీత్ సింగ్ (రూ. 87లక్షలు),

త్రిష రూ. 85లక్షలు), అంజలి రూ. 75 లక్షలు, నిత్యామీనన్ రూ. 73 లక్షలు తీసుకుంటున్నట్లు సమాచారం.





## ప్రమోషన్ కోసం ఫారిన్

ఎన్నారైల అభిరుచికి తగ్గట్టే కాస్త డిఫరెంట్‌గా సైజ్ జీరో సినిమాని ప్రమోట్ చేయాలని ప్లాన్ డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే సైజ్ జీరో ఆడియో డిఫరెంటుగా చేసి ఆడియెన్‌ని మెప్పించారు. అదే కోవలో ఇప్పుడు ఎన్నారైలకు స్పెషల్ ట్రీట్ ఇవ్వబోతున్నారు. ఒబిసిటీ సమస్య మనకంటే అమెరికాలోనే ఎక్కువ కాబట్టి స్వీటీని చూసి మనసు పడి అమెరికాలో ఉన్న బొద్దమ్మాయిలంతా ఈ సినిమా చూసేయడం ఖాయం అన్న సంగతి అర్థమవుతోంది. అయితే అనుష్క అమెరికా టూర్ కావు తగ్గడానికి లైపో చేయించుకోడానికి అని రూమర్లు వినిపిస్తున్న వేళ.. అసలు అమ్మడు అక్కడకెళ్ళేది ప్రమోషన్లకు అని తెలియడంతో ఫ్యాన్స్ ఆనందపడుతున్నారు. ఈ చిత్రానికి ఏ.ఎస్. ప్రకాశరావు (ప్రకాష్ కోవెలమూడి) దర్శకత్వం వహించారు. పివిపి నిర్మించారు.



Editor-in-Chief : Pattan H Khan, Printed and Published by him, Owner: Pattan H Khan APTEL14598. Printed at Jagathi Publications Ltd., D.No. 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist., A.P.. Cell : 94406 62699, email : rv@rajadhanivartalu.com